# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

డెయిలీ. కామ్

శనివారం
27.12.2025

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



మానసాని కృష్ణా రెడ్డి

వాస్తవం డిజిటల్ మీడియా ప్రధాన సంపాదకులు

చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్



చదవండి..చదివించండి

నిఖార్సయిన పత్రిక

9618616110

8074124190


# అదుపులేని విమర్శలు

సీఎం రేవంత్ రెడ్డి నోటి నుంచి తీవ్రమైన భాష రావడం దురదృష్టకరం.తాజాగా కొడంగల్ వేదిక మీద నుంచి కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావుల మీద సీఎం రేవంత్ రెడ్డి వాడిన తీవ్ర పదజాలంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# అనవసర శపథాలు

## సీఎం నోటి నుంచి ఆ మాటలా?



2

సీఎం రేవంత్ రెడ్డి తన ప్రతిష్ఠను తనే తగ్గించుకునేవిధంగా మాట్లాడుతున్నారు. తరచూ ఆయన మాజీ సీఎం కేసీఆర్ మీద వాడుతున్న భాష పూర్తిగా అభ్యంతరకరంగా ఉంటోంది. రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు వాడిన భాషనే సీఎం అయిన తర్వాత కూడా కొన సాగిస్తుండటం గమనార్హం. సీఎం హెూదాలో ఉన్న వ్యక్తి నుంచి వచ్చే ప్రతీ మాటను ప్రజలు సీరియస్‌గా తీసుకుంటారు.

- బీఆర్ఎస్‌కు పడింది కామానే..
- అధికారపక్షానికి ప్రధాన ప్రత్యామ్నాయం కారే
- కారు,కమలం కలిసే ఛాన్స్?
- హామీల అమలుతోనే రేవంత్‌కు భవిష్యత్
- జనంలో చాపకింద నీరులా సర్కార్ వ్యతిరేకత
- క్షేత్రస్థాయిలో ఉన్న నిజం అదే
- అదుపులేని విమర్శలతో అనర్థమే




## బీజేపీలోకి
# రాజాసింగ్?

### పార్టీ ఆహ్వానిస్తే వెళ్తానంటోన్న ఎమ్మెల్యే



**హైదరాబాద్ సిటీ, డిసెంబరు 26 :** బీజేపీ రాష్ట్ర నాయకత్వం తీరుపై అసంతృప్తితో పార్టీకి రాజీనామా చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మనసు మార్చుకున్నారు. పార్టీ నుంచి ఆహ్వానం అందితే తిరిగి చేరేందుకు సుముఖంగా ఉన్నట్టు శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. "ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఉండి.. ఒకరు గొడవ పడి బయటకు వెళితే.. ఎప్పుడో అప్పుడు ఆ సోదరుడు ఇంటికి తిరిగి రావాల్సి ఉంటుంది. ఈరోజు కాకపోతే రేపు నేను కూడా కుటుంబంలాంటి పార్టీలోకి వెళ్లాల్సి ఉంటుంది. ఆ శుభ సమయం ఎప్పుడు వస్తుందో చెప్పలేము" అని వ్యాఖ్యానించారు. బీజేపీకి తాను నిజమైన సైనికుడినని, జాతీయ, రాష్ట్ర కీలక నేతలు పిలిచిన రోజు తిరిగి పార్టీలోకి వెళ్తానని అన్నారు. అసెంబ్లీలో స్వేచ్ఛ ఇవ్వాలని, ఎమ్మెల్యే, ఎంపీలు వారి నియోజకవర్గంలో స్వేచ్ఛగా ఉన్నప్పుడే పార్టీ భవిష్యత్తులో అధికారంలోకి రాగలుగుతుందని అభిప్రాయపడ్డారు. పార్టీ పెద్దల నుంచి తనకు తప్పకుండా పిలుపు వస్తుందని, తమకు స్వేచ్ఛ ఇస్తే బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలతో యుద్ధం చేస్తామన్నారు.

# 1300 కోట్లతో ఎయిమ్స్ ఆస్పత్రి నిర్మాణం

### దేశవ్యాప్తంగా డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం : కిషన్‌రెడ్డి

### మండలానికో కల్చరల్ భవనం : జూపల్లి

**ఆదిలాబాద్, డిసెంబరు 26 :** హైదరాబాద్ శివారు బీబీనగర్‌లో రూ.1300 కోట్లతో ఎయిమ్స్ ఆస్పత్రి నిర్మిస్తున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాకు ఓ మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయడంతో పాటు పీజీ సీట్లను పెంచుతున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. శుక్రవారం ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆస్పత్రిలో రూ.23.75 కోట్ల నిధులతో నిర్మించిన క్రిటికల్ కేర్ 50 పడకల ఆస్పత్రిని రాష్ట్రమంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మంచిర్యాల టు నాగపూర్ గ్రీన్‌ఫీల్డ్ హైవే, ఆదిలాబాద్ టు ఆర్మూర్ రైల్వేలైన్ నిర్మాణానికి సర్వే కొనసాగుతోందన్నారు. భారీ వర్షాలకు రాష్ట్రంలో సోయాబీన్ పంట దెబ్బతిన్నదని, ఈ విషయంపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. మార్చి చివరి వరకు పత్తి పంట కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. కాగా రాష్ట్ర ఆర్థిక పరి స్థితి ఎంతో అధ్వానంగా ఉందని, అయినా పలు ఆస్పత్రులకు నిధులు కేటాయిస్తున్నామని జూపల్లి అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో విద్య, వైద్యం కోసం ఎంతో చేయాల్సి ఉందన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ఎయిర్‌పోర్టును ఏర్పాటు చేస్తే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, పర్యాటకులు పెరుగుతారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో కల్చరల్ భవనాలను నిర్మిస్తామన్నారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పత్రికలు చదవడం మస్ట్

### స్క్రీన్ టైమ్ తగ్గించేందుకు యూపీ ప్రభుత్వం ఉత్తర్వులు

**లక్నో:** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇకపై పత్రికలను తప్పనిసరిగా చదవాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నేటి తరం విద్యార్థులు ఎక్కువ కాలం మొబైల్, కంప్యూటర్లతో గడుపుతున్న క్రమంలో వారి స్క్రీన్ టైమింగ్‌ను తగ్గించి వారిలో పఠనాసక్తిని పెంపొందించే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల్లోని ప్రాథమిక, విద్యార్థులు తప్పనిసరిగా పత్రికలను చదవాలని ఆదేశించిన ప్రభుత్వం, ఈ మేరకు మార్గదర్శకాలు విడుదల చేసింది. దీని కోసం పాఠశాల లైబ్రరీలో హిందీ, ఇంగ్లిష్ పేపర్లు విద్యార్థులకు అందుబాటులో ఉంటాయి. నిర్దేశిత సమయంలో వెళ్లి పత్రికల్లోని ఎడిటోరియల్, జాతీయ, అంతర్జాతీయ, క్రీడా వార్తలను విద్యార్థులు రొటేషన్ విధానంలో చదవాల్సి ఉంటుంది. అదే సమయంలో 'వర్డ్ ఆఫ్ ద డే' ఎక్సర్‌సైజ్‌ను కూడా నిర్వహిస్తారు. ఆ రోజు పత్రికల్లోని ఐదు కష్టమైన పదాలను ఎంపిక చేసి వాటిని నోటీస్‌బోర్డ్‌పై రాస్తారు. దీని ద్వారా విద్యార్థుల్లో పదజాలంపై పట్టు పెరుగుతుంది. పత్రికలు చదవడం ద్వారా విద్యార్థుల్లో జీకే, పదజాలం, విమర్శనాత్మక ఆలోచన, ఏకాగ్రత, సామాజిక చైతన్యం పెరుగుతుందని అధికారులు పేర్కొన్నారు.



# అదుపులేని విమర్శలు

సీఎం రేవంత్ రెడ్డి నోటి నుంచి తీవ్రమైన భాష రావడం దురదృష్టకరం.తాజాగా కొడంగల్ వేదిక మీద నుంచి కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావుల మీద సీఎం రేవంత్ రెడ్డి వాడిన తీవ్ర పదజాలంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



# అనవసర శపథాలు

## సీఎం నోటి నుంచి ఆ మాటలా?

సీఎం రేవంత్ రెడ్డి తన ప్రతిష్ఠను తనే తగ్గించుకునేవిధంగా మాట్లాడుతున్నారు. తరచూ ఆయన మాజీ సీఎం కేసీఆర్ మీద వాడుతున్న భాష పూర్తిగా అభ్యంతరకరంగా ఉంటోంది. రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు వాడిన భాషనే సీఎం అయిన తర్వాత కూడా కొనసాగిస్తుండటం గమనార్హం. సీఎం హెూదాలో ఉన్న వ్యక్తి నుంచి వచ్చే ప్రతీ మాటను ప్రజలు సీరియస్‌గా తీసుకుంటారు.

- బీఆర్ఎస్‌కు పడింది కామానే..
- అధికారపక్షానికి ప్రధాన ప్రత్యామ్నాయం కారే
- కారు,కమలం కలిసే ఛాన్స్?
- హామీల అమలుతోనే రేవంత్‌కు భవిష్యత్
- జనంలో చాపకింద నీరులా సర్కార్ వ్యతిరేకత
- క్షేత్రస్థాయిలో ఉన్న నిజం అదే
- అదుపులేని విమర్శలతో అనర్థమే



కె.ఆర్ ఉన్నమాట

సీఎం రేవంత్ రెడ్డి తన ప్రతిష్ఠను తనే తగ్గించుకునే విధంగా మాట్లాడుతున్నారు.తరచూ ఆయన మాజీ సీఎం కేసీఆర్ మీద వాడుతున్న భాష పూర్తిగా అభ్యంతరకరంగా ఉంటోంది.రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు వాడిన భాషనే సీఎం అయిన తర్వాత కూడా కొనసాగిస్తుండటం గమనార్హం.నాడు కేసీఆర్ సర్కార్‌ని ఎదుర్కోవడంలో పార్టీ కార్యకర్తలను ఉత్తేజపర్చడానికి కేసీఆర్, కేటీఆర్ మీద తిట్లదండకాలను అందుకుని కాంగ్రెస్ పార్టీలో ఊపుతెచ్చారు.అప్పుడు రేవంత్ వాడిన భాష ఆమోద యోగ్యం కాకున్నా కేసీఆర్ వ్యతిరేకులు రేవంత్ భాషను అభిమానించారు.అయితే సీఎం హెూదాలో ఉన్న వ్యక్తి నుంచి వచ్చే ప్రతీ మాటను ప్రజలు సీరియస్‌గా తీసుకుంటారు.మంచీచెడులను చర్చించుకుంటారు.అలాంటి సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డి నోటి నుంచి తీవ్రమైన భాష రావడం దురదృష్టకరం.తాజాగా కొడంగల్ వేదిక మీద నుంచి కేసీఆర్,కేటీఆర్,హరీష్ రావుల మీద సీఎం రేవంత్ రెడ్డి వాడిన తీవ్ర పదజాలంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.మటన్ కొట్టు మాటలు..బోటీ కొట్టుడు విమర్శలు పూర్తిగా సీఎం స్థాయికి తగినవికావు.

అదేవిధంగా తాను రాజకీయాల్లో ఉన్నన్ని రోజులు కేసీఆర్ కుటుంబానికి అధికారాన్ని దక్కనీయనని ఆయన శపథం చేయడం వింత పరిణామమే.ఎందుకంటే ఒకరి రాజకీయ చరిత్రను ముగిస్తానని ఇంకొకరు చెప్పడం అవివేకమే అవుతుంది.ఏ రాజకీయ పార్టీ చరిత్ర అయినా ఏ రాజకీయ నాయకుడి ఎదుగుదలనైనా అందలం ఎక్కించేది..పాతాళానికి పడేసేది ప్రజలు మాత్రమే. బీఆర్ఎస్ పదేండ్ల పాలనకు కేవలం కామా మాత్రమే పడింది.. ఫుల్‌స్టాప్ కాదన్నది రేవంత్ రెడ్డి గ్రహించాల్సిన సూక్ష్మం.

పదేండ్ల కేసీఆర్ పాలనలో అనేక సంక్షేమ పథకాల అమలుతోపాటు అనేక అవకతవకలు,అవినీతి వ్యవహారం చోటుచేసుకున్న విషయం ముమ్మాటికీ వాస్తవమే.ఆ పార్టీ గత ఎన్నికల్లో పల్టీకొట్టడానికి కేసీఆర్,కేటీఆర్,కవితతో పాటు నాటి సిట్టింగు శాసనసభ్యుల నియంతపోకడలు, అన్యాయాలే కారణాలు.గడిచిన ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడానికి బీఆర్ఎస్ వ్యతిరేక ప్రభంజనమే ప్రధాన అంశంగా ఉంది.బీఆర్ఎస్ పాలన మీద వ్యతిరేకత ఏర్పడితే సహజంగా రాష్ట్రంలో ప్రధాన ప్రత్యామ్నాయంగా ఉన్న పార్టీ వైపు జనాలు మొగ్గు చూపుతారు.అందుకే నాడు బీఆర్ఎస్ వ్యతిరేక ఓటర్లంతా కాంగ్రెస్ వైపు మళ్ళారు.ఇక్కడ రథసారథిగా రేవంత్ ఉన్నా లేకున్నా కాంగ్రెస్ గెలిచి ఉండేది.గడిచిన ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపులో రేవంత్ పాత్ర ఉండి ఉండొచ్చు..కానీ మొత్తం గెలుపు క్రెడిట్ అంతా రేవంత్ ఖాతాలోకి వేయడం అనేది అవివేకమే.స్వంత బలంతో నెగ్గగలిగే స్థాయి అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీలో అనేకమంది ఉన్నారు.అక్కడ రేవంత్ ఉన్నా లేకున్నా వారు గెలిచేవారే. అయితే కొంత ఆర్థిక తోడ్పాడుతోపాటు మరికొంత కేసీఆర్ సర్కార్‌ని ఎదుర్కోవడానికి వాడిని రేవంత్ శృతిమించిన విమర్శలు..బూతుల దండకాలు జనాలను ఆకర్శించాయి.ఇక జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం కేవలం రేవంత్ పాలనకు రెఫరెండం అనడం సరికాదు.అక్కడ కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న నవీన్‌యాదవ్ స్వంత బలంతో పాటు బీఆర్ఎస్ అభ్యర్థికి రావాల్సినంత సానుభూతి రాలేకపోవడంతోనే కాంగ్రెస్ జయకేతనం ఎగరేసింది.ఈ గెలుపును కూడా రేవంత్ ఖాతాలో వేసుకుని చూశారా.. సీఎంగా రేవంత్ బలం అనే భజనపరుల భజనల్లో మునిగిపోతే విడ్డూరంగానే ఉంటుంది.ఇక తాజాగా మూడు దశల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీ సంఖ్యాపరంగా పైచేయి సాధించింది.అయితే పూర్తి ఆధిపత్యం మాత్రం కానేకాదు.ప్రతిపక్ష పార్టీలు కూడా ఘనీయంగా గ్రామాల్లో పట్టుసాధించిన విషయాన్ని మరువరాదు.చాలామంది ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో అధికారపార్టీకి ప్రతికూల ఫలితాలు ఎదురవడం గమనార్హం.సహజంగా స్థానిక సంస్థల ఎన్నికలు అధికార పార్టీలకే అనుకూలంగా ఉంటాయి.సంఖ్యాపరంగా పైచేయి ఉందికనుక వచ్చే ఎన్నికల్లో కూడా మాదే గెలుపు అని ప్రధాన ప్రతిపక్షమే లేదని ఆ పార్టీ భూస్థాపితం అయిందని అనుకుంటే ఎలా? రాజకీయాల్లో నేడు ఉన్న పరిస్థితి రేపు ఉండదు.ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత ముదిరితే ప్రత్యామ్నాయం వైపు ఓటర్లు పోటెత్తుతారు. అంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ మళ్లీ గెలవాలన్నా,కేసీఆర్ కుటుంబం అధికారానికి దూరం కావాలన్నా ఉన్న మార్గం ఒక్కటే. ఆ మార్గమే ప్రజలకు ఇచ్చిన హామీల అమలు.గడిచిన ఎన్నికల సమయంలో అనేక హామీలను కాంగ్రెస్ పార్టీ తమ మ్యానిఫెస్టోలో పెట్టిన విషయం తెల్సిందే.ఇప్పుడు రేవంత్ సర్కార్ కొలువుదీరి రెండేళ్లు పూర్తయ్యాయి.ఈ రెండేళ్ల కాలంలో ఇచ్చిన హామీలు ఎన్ని? అమలు చేస్తున్నవి ఎన్ని? అని బేరీజు వేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజల్లో వ్యతిరేకత ఉందా? ఉంటే ఏ స్థాయిలో ఉందనే విషయాన్ని రేవంత్ క్షేత్రస్థాయిలో తెలుసుకుని ఉండాల్సిన అవసరం కూడా ఉంది.ఈ పరిశీలన చేసి ఉండి ఉంటే రేవంత్ రెడ్డి కొడంగల్‌లో కేసీఆర్ కుటుంబానికి అధికారం దక్కనీయనని,మళ్లీ కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకొని వస్తా అనే శపథాలను చేసి ఉండరు.ఎందుకంటే ప్రస్తుతం ఈ రెండేళ్ల పాలన అనంతరం ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ ఓటమి తథ్యం.ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది.ఎన్నో ఆశల నడుమ కొలువుదీరిని రేవంత్ ప్రభుత్వం ప్రజల ఆశలను నెరవేర్చడంలో దారుణంగా విఫలమైందనే భావన చాపకింద నీరులా ఉంది.క్షేత్రసాథయిలో రేవంత్ రెడ్డిని సీఎంగా మెజార్టీ జనాలు అంగీకరించలేకపోతున్నారు.ఆయన భాష,హావభావాలు, అదుపులేని విమర్శలతో కావాల్సినంత వ్యతిరేకతను కొనితెచ్చుకున్నారు.ఇప్పుడు గెలిచిన ఎమ్మెల్యేలల్లో మూడొంతుల మంది ఇంటిదారి పట్టే పరిస్థితే క్షేత్రస్థాయిలో ఉంది. ఉదాహరణకు ఉమ్మడి వరంగల్,కరీంనగర్,ఆదిలాబాద్ జిల్లాల్లో జిల్లాకి ఒకరో ఇద్దరో తప్ప మిగతా ప్రజాప్రతినిధులకు పరాభవం తప్పదనే పరిస్థితే ఉంది.దక్షిణ తెలంగాణలో కూడా ఇదే పరిస్థితి ఉంది.మరి ఇలాంటి పరిస్థితుల్లో రేవంత్ రెడ్డి అనవసర శపథాలు హద్దులు మీరిన విమర్శలు చేయడం పూర్తిగా రాజకీయ అవివేకమే.ఉన్నది ఉన్నట్లుగా చెప్పాలంటే ప్రజావ్యతిరేకత ఇలానే కొనసాగితే ప్రధాన ప్రత్యామ్నాయంగా ఉన్న బీఆర్ఎస్‌దే మళ్లీ అధికారం.ఇప్పటికీ పల్లెల్లో,పట్టణాల్లో బలంగా ఉన్న పార్టీ బీఆర్ఎస్సే.రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఎన్నికల బరిలో నిలవగలిగే సామర్థ్యం ఉన్న నేతలు బీఆర్ఎస్‌లో ఉన్నారు.అన్నింటికన్నా ముఖ్యంగా కేసీఆర్ అనే బలమైన నాయకత్వ రూపం బీఆర్ఎస్ పార్టీకి పెద్ద వరం.ఇదిలా ఉంటే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది మేమే అని బీజేపీ నేతలు ఎన్ని చెప్పినా కమలనాథులకు రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదు.మెజార్టీ ఓటర్లున్న గ్రామీణంలో పార్టీకి పట్టులేనప్పుడు ఇక అధికారం మాదే అని చెప్పడం పూర్తి అసత్యమే అని అనుకోవాలి.ఈ విషయం బీజేపీ నాయకత్వానికి కూడా తెలుసు.అయితే వచ్చే ఎన్నికల నాటికి బీజేపీ,బీఆర్ఎస్ పార్టీల నడుమ పొత్తు ఉండే అవకాశం నూటికి తొంభైశాతం ఉంది.ఆంధ్రప్రదేశ్‌లో మాదిరిగా తెలంగాణలో కూడా బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు పెట్టుకుంటునే అవకాశం మెండుగా ఉంది.బీఆర్ఎస్‌కూడా మైనార్టీ ఓటర్లను దృష్టిలో ఉంచుకుని బీజేపీని అంటరాని పార్టీకి చూసే పరిస్థితి ఇప్పుడు లేదు.మైనార్టీలే బీజేపీకి పెద్ద ఎత్తున ఓట్లు వేస్తున్నప్పుడు ఇక పొత్తు విషయంలో బీజేపీని అంటరాని పార్టీకి చూడటం ఎందుకనే ప్రశ్న ఆ పార్టీ నేతల నుంచే వ్యక్తమవుతోంది.ఒకవేళ తెలంగాణలో బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు కనుక పొత్తు పెట్టుకునే పక్షంలో సీఎం పీఠం బీఆర్ఎస్,డిప్యూటీ సీఎం కుర్చీ బీజేపీకి దక్కేవిధంగానే పొత్తులుంటాయి.ఈ పొత్తుగనుకు కుదిరేపక్షంలో ఇరుపక్షాలకు ఉపయుక్తంగానే ఉంటుందనే అభిప్రాయం ఇరుపార్టీల్లో ఉంది.కేసులు,అధికార కాంగ్రెస్‌ని ఎదుర్కోవడం వంటి ఇబ్బందులను ఎదుర్కోవాలంటే బీజేపీతో జతకట్టడమే బీఆర్ఎస్‌కు మేలు.అలాగే సరియైన క్యాడర్‌లేదు..పల్లెల్లో పట్టులేదు.అధికారంలోకి రావడానికి కావాల్సినంత స్వంత బలం లేదు కావున బీఆర్ఎస్‌తో జతకడితే కనీసం అధికారాన్నైనా పంచుకునే అవకాశం దక్కుతుందనే ఆలోచన బీజేపీ నేతల్లో ఉంది. కాంగ్రెస్‌తో ఎలాగూ బీజేపీ జతకట్టలేదు కావున ఉన్న ప్రత్యామ్నాయం బీఆర్ఎస్.అందుకే కారు,కమలం జతకట్టే రాజకీయ అనివార్యత రాష్ట్రంలో ఏర్పడక తప్పదు. మరి ఈ పరిస్థితుల్లో బీఆర్ఎస్‌కు అధికారం దక్కనీయనని రేవంత్ రెడ్డి చేస్తున్న శపథాలు ఏమేర ఫలిస్తాయో తెలియదు.అయితే ఒక్కటి మాత్రం నిజం...బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అండ్ ఫ్యామిలీ మీద రేవంత్‌కు కావాల్సినంత కసి ఉన్నది.తనని జైలుపాలు చేసిన ఆ కుటుంబానికి అధికారం దక్కనీయననే శపథం మొదటి నుంచి చేస్తూ వస్తున్నారు.తన పార్టీ ఏమైనా పర్వాలేదు.. రాజకీయంగా తను నష్టపోయినా పర్వాలేదు..కానీ కేసీఆర్ అనే మొక్కను ఈ గడ్డమీద మెలకెత్తనీయను అనే శపథం రేవంత్ చాలారోజులుగా బహిరంగంగానే చేస్తూ వస్తుండటం గమనార్హం.ఇందుకు అనుగుణంగానే రేవంత్ రెడ్డి బీజేపీ నేతలతో సఖ్యతగా ఉంటున్నారే ప్రచారం ఉంది. పరోక్షంగా కమల వికాసానికి రేవంత్ దారులు వేస్తున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి.ఇందులో నిజానిజాల సంగతి ఎట్లున్నా బీజేపీతో బీఆర్ఎస్‌ని కలవనీయకుండా రేవంత్ తనకు తెల్సిన అన్ని రాజకీయాలను ఉపయోగించినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు.ఏపీ సీఎం చంద్రబాబు మధ్యవర్తిత్వంలో బీజేపీతో సఖ్యత దారులను వేసుకుని భవిష్యత్‌లో బీఆర్ఎస్‌ని దెబ్బతీయాలనే లక్ష్యంతో రేవంత్ రాజకీయం చేస్తున్నారనే ఆరోపణలుకూడా ఉన్నాయి.ఇందులో నిజానిజాల సంగతి ఎలా ఉన్నా.. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీనే అని రాష్ట్రంలో కమలం బలాన్ని కృత్రిమంగా పెంచాలనే ఎత్తుగడ వేసినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని పలువురు అంటున్నారు.ఈ నమ్మకంతోనే మళ్ళీ కేసీఆర్ కుటుంబానికి అధికారం దక్కనీయను..ఇదే నా శపథం అంటూ సీఎం రేవంత్ గట్టిగా శపథం చేస్తున్నారనే అనుమానం కూడా ఉంది.అయితే సీఎం రేవంత్ రెడ్డి అనుకున్నట్లు బీజేపీ రాజకీయాలు ఉండకపోవచ్చు.రాష్ట్రాల్లో రెండు ప్రత్యర్థి పార్టీలతో లోపాయికారీ ఒప్పందాలు నెరుపుతూ రెండు పార్టీలను ఒకరిమీద ఒకర్ని ఉసిగొల్పుతూ అధికారాన్ని పంచుకోవడం అనే కమలనాథుల రాజకీయంలో ఎవరైనా పావులుగా మిగిలిపోవాల్సిందే.ఇందుకు రేవంత్ రెడ్డి చంద్రబాబు ,వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి,కేసీఆర్‌లు మినహాయింపేమీ కాదు.అందుకే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనే మళ్ళీ అధికారంలోకి రావాలని కోరుకోవడంలో నూటికి నూరుశాతం అర్థం ఉంటుంది..అంతే తప్ప కేసీఆర్‌నో ఇంకొకరినో అధికారంలోకి రాకుండా చేస్తా అని శపథాలు చేయడం తగదు.ప్రజలకు ఇచ్చిన హామీలను నూటికి తొంభైశాతం అమలు చేసి పాలనను గాడిలో పెట్టి ప్రజలకు వాస్తవాలను నిజాయితీగా వివరిస్తే ఖచ్చితంగా మంచి ఫలితాలే ఉంటాయి.ప్రత్యర్థిని తగ్గించాలని నోటికి పదును పెట్టి అదుపులేని మటన్ కొట్టు మాటలు..బోటీ కూర విమర్శలు చేస్తే జనాల్లో సీఎం కుర్చీ పలచనవడంత తప్పమరొకటి కాదు.ఒక సీఎం నోటి నుంచి వచ్చే ప్రతీ మాట హుందాతనానికి నిలువెత్తు నిదర్శనంగా ఉండాలి.సీఎం చెప్పారంటే అందులో నిజం ఉందని జనాలు విశ్వసించాలి.అప్పుడే ప్రజల్లో గౌరవం ఇనుమడిస్తుంది.విషయం లేనప్పుడే శబ్ధం ఎక్కువగా ఉంటుందంటారు.ఇప్పుడు ప్రభుత్వంలో పసలేదుకాబట్టే సీఎం రేవంత్ నోటి నుంచి సౌండ్ ఎక్కువగా వస్తోందనే ఆరోపణలు ఉన్నాయి.మైకు దొరికితే తనని తను మర్చిపోవడం అనే వీక్‌నెస్ రేవంత్‌కు ఉందనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ ప్రచారంలో నిజం లేదని నిరూపించుకోవాల్సిన బాధ్యత ఇప్పుడు రేవంత్ మీదనే ఉంది.చూడాలి మరి సీఎం రేవంత్‌లో మార్పు వస్తుందో లేదో.

..................................................

**మానసాని కృష్ణా రెడ్డి**
9618616110
8074124190

# భారత గడ్డపై సిపిఐది వందేళ్ళ చరిత్ర

**సీపీఐ పోరాటాలతోనే**
**దేశానికి సంపూర్ణ స్వాతంత్రం**
**మతోన్మాదుల మెడలు వంచేది కమ్యూనిస్టులే**
**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి**
**తక్కల్లపల్లి శ్రీనివాసరావు**
**గుండ్లసింగారంలో ఘనంగా సిపిఐ వందేళ్ళ**
**ఆవిర్భావ వేడుకలు**



వాస్తవం : హనుమకొండ

హనుమకొండ మండలం, గుండ్లసింగారం :లో భారత గడ్డపై సిపిఐది వందేళ్ళ చరిత్ర అని, సీపీఐ పోరాటాలతోనే దేశానికి సంపూర్ణ స్వాతంత్రమని, మతోన్మాదుల మెడలు వంచేది కమ్యూనిస్టులేని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం సిపిఐ వంద సంవత్సరాల ఆవిర్భావ వేడుకలు గుండ్ల సింగారంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం ఎదుట సిపిఐ పతాకాన్ని ఎగురవేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో సీపీఐ రాజీలేని పోరాటాన్ని నిర్వహించి దేశ ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను కల్పించడంలో ముందంజలో నిలిచిందన్నారు. భారతదేశ స్వాతంత్రం రాకముందు 1925 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో డిసెంబర్ 26న ప్రారంభమైన భారత కమ్యూనిస్టు పార్టీ అనేక కుట్ర కేసులు ఎదుర్కొని, లక్షలాదిమంది ప్రాణ త్యాగాలతో, ఎన్నో వీరోచిత పోరాటాలు చేసి భారతదేశానికి స్వాతంత్రం పోరాటం పాల్గొన్న ఘనత సిపిఐ దేనని అన్నారు. సీపీఐ 100వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా కూడు, గూడు లేనటువంటి నిరుపేద ప్రజలకు అండగా ఎర్రజెండా ముందు ఉంటుందని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణాలు ఇచ్చి, లక్షలాది ఎకరాలను పేద ప్రజలకు భూమిని పంపిణీ చేసిన చరిత్ర సిపిఐ పార్టీకి తప్ప ఏ ఇతర పార్టీలకు లేదని వారు కొనియాడారు. నేడు పాలకవర్గాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు కొనసాగిస్తూ నిత్యం ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ సీపీఐ అని వారు తెలిపారు. నాటి స్వాతంత్ర్యోద్యమంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాత్ర ఏమాత్రం లేదని, స్వాతంత్ర్య పోరాటంలో వారు పాల్గొనలేదని అన్నారు. స్వాతంత్ర్యం సిద్దించి ఏడు దశాబ్దాలు గడిచినా ప్రజలకు నేటికీ స్వాతంత్ర్య ఫలాలు దక్కలేదని అన్నారు. నేడు దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని విస్మరించి సంపన్నులకే ఊడిగం చేస్తున్నదన్నారు. దేశ సంపదను ఆధాని, అంబానీలకు దోచి పెడుతూ, వారికి రాయితీలు ఇస్తూ రైతులని, కార్మికుల్ని, పేద ప్రజల నడ్డి విరుస్తూ, వారి సంక్షేమాన్ని మోడీ ప్రభుత్వం గాలికి వదిలేయడం జరిగిందని అన్నారు. ప్రకృతిని, పర్యావరణాన్ని ధ్వంసం చేస్తూ దేశ సంపదను, సహజ వనరులను కార్పొరేట్ వర్గాలకు దోచి పెడుతున్న బీజేపీ ప్రభుత్వం చర్యలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. దేశంలో మతోన్మాదుల మెడలు వంచే శక్తి కమ్యూనిస్టులకే ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ ఎ స్టాలిన్, నేదునూరి రాజమౌళి, మునిగాల బిక్షపతి, మండల సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్, గ్రామ పెద్దలు గాదె రాజయ్య, కట్కూరి కల్యాణ్, కట్కూరి కృష్ణ, జన్ను కృష్ణ, గాదె మొగిలి, జన్ను మహేష్, సిపిఐ నాయకులు పొనుగోటి రాము గోపాల్ చారి, పూజారి అమృతయ్య, కొడపాక బాబు, మామునూరి దామోదర్, బొమ్మకంటి మహేష్, మాలోతు మంగ, నలువాల సంధ్య, కొలుగూరి రాధిక, గిన్నారపు రోహిత్, గుగులోతు సురేష్, గుడిసె వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండలు రాకముందే మేల్కొన్న సర్పంచ్

**భగీరథ నీటి కష్టాలకు చెక్**
**అన్నారంలో పైప్‌లైన్ పనుల శ్రీకారం**



వాస్తవం : తుంగతుర్తి

రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, గ్రామంలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడమే తమ ప్రాధాన్యత అని అన్నారం గ్రామ సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం తుంగతుర్తి మండలం అన్నారం గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా, జెసిబిలతో పైప్‌లైన్ విస్తరణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కీలక అంశాలను ప్రస్తావించారు:మిషన్ భగీరథ అంతరాయాలు: గ్రామ ప్రజలు ప్రధానంగా మిషన్ భగీరథ నీటిపైనే ఆధారపడుతున్నారని, అయితే సాంకేతిక లోపాలు లేదా సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఎండాకాలం సవాలు: రాబోయే ఎండాకాలంలో నీటి ఎద్దడి మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని, దానిని ఎదుర్కోవడానికి ప్రత్యామ్నాయంగా ఈ పైప్‌లైన్ పనులను యుద్ధప్రతిపాదికన చేపట్టినట్లు తెలిపారు. శాశ్వత పరిష్కారం: భగీరథ నీరు సక్రమంగా అందని ప్రాంతాలకు కూడా ఈ కొత్త పైప్‌లైన్ ద్వారా నీటిని చేరవేసి, గ్రామంలో తాగునీటి కష్టాలనేవి లేకుండా చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు సర్పంచ్ తీసుకుంటున్న ఈ ముందస్తు చర్యల పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



వాస్తవం : కాటారం

కాటారం మండలంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. బాధిత కుటుంబాలను స్వయంగా కలిసి వారి ఆవేదన విని, మనోధైర్యం కల్పించారు. ఆదివారం పేట గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కుమ్మరి అంకయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే దామరకుంట గ్రామపంచాయతీలో అనారోగ్యంతో మృతి చెందిన పల్లె బాలరాజు, కనుకుంట్ల పోచయ్య కుటుంబాలను కూడా పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా పుట్ట మధుకర్ మాట్లాడుతూ "బాధలో ఉన్న కుటుంబాలకు అండగా ఉండటం మన బాధ్యత. ప్రజల కష్టసుఖాల్లో పాల్గొనడమే నిజమైన ప్రజాసేవ" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్కురా రాకేష్, జోడు శ్రీనివాస్, ఉప్పు సంతోష్, మానెం రాజబాబు, మున్నూర్, కొండపర్తి రవి, శ్రీరాముల రజనీకాంత్, రత్న రమేష్ రెడ్డి, దుర్గం రాజేష్, ముంత బాపు, కుమ్మరి సారయ్య, ఆతుకూరి రాజశేఖర్, గుండ్లపల్లి రాజు, వేములవాడ రాజబాబు, ఆతుకూరి సమ్మయ్య, బాసాని రవి, జిల్లెల్ల శంకర్, గోనె రాజిరెడ్డి, మంగలి సత్తి, డాక్టర్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి లక్ష్యం...కాంగ్రెస్‌లో చేరిన నూతన సర్పంచ్

వాస్తవం : తంగళ్ళపల్లి



రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం రామచంద్రపూర్ గ్రామ సర్పంచ్ గంధం శ్రీనివాస్, వార్డు సభ్యులు పత్యం శేఖర్‌లు గంధం రాజు,గంధం యాదగిరి,సత్యపాల్ నేడు కెకె మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.గ్రామ శాఖ అధ్యక్షులు దాకూరి మాధవ్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ ఆధ్వర్యంలో నేడు నామాపూర్ లోని కెకె మహేందర్ రెడ్డి నివాసం లో పార్టీ లో చేరడం జరిగింది.వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన కెకె మహేందర్ రెడ్డి.రేవంత్ రెడ్డి ప్రజా పాలన పై నమ్మకంతో తమ గ్రామం అభివృద్ధి కోరి పార్టీ లో చేరిన వారికి అండగా ఉంటాము అని బరోసా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్, గుగ్గిళ్ళ శ్రీకాంత్, బైరినేని రాము, సత్తు శ్రీనివాస్, మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతరాలు లేని సమసమాజ స్థాపనే లక్ష్యం

గజ్వేల్‌లో ఘనంగా సీపీఐ
శత జయంతి ఉత్సవాలు
ప్రత్యేక తెలంగాణ
ఉద్యమంలో సిపిఐ పార్టీ కీలక పాత్ర
ఈ దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో
ప్రధాన పాత్ర
ఎర్రజెండా, కమ్యూనిస్టులు లేని పోరాటాలు లేవు
జనవరి 18 న ఖమ్మంలో నిర్వహించే శతయంతి
ముగింపు బహిరంగ
సభను జయప్రదం చెయ్యాలి
సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

ఈ దేశంలో ఎర్రజెండా, కమ్యూనిస్టులు లేని పోరాటాలు లేవని సీపీఐ పార్టీ పేదల పక్షాన నిరంతరం పోరాడుతూనే ఉంటామని, అంతరాలు లేని సమ సమాజ స్థాపనే లక్ష్యంగా పని చేస్తామని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. శుక్రవారం గజ్వేల్ కేంద్రంలో సీపీఐ 101వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని పార్టీ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద సీపీఐ అరుణ పతాకాన్ని మంద పవన్ ఆవిష్కరించి మాట్లాడారు. 1925 డిసెంబర్ 26న సిపిఐ పార్టీ కాన్పూర్లో ఆవిర్భావం నుండి నేటి వరకు అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించిన ఘనత ఉందని చట్టసభల్లో కార్మికుల, కర్షకుల విద్యార్థులకు అనేక చట్టాలు చేసినటువంటి ఘనత సిపిఐ పార్టీకి ఉన్నది అన్నారు. దేశ స్వాతంత్ర్యం ఉద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాట నిర్వహించి అనేక మంది కమ్యూనిస్టులు వీరమరణం పొంది దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషించిందని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటలు నిర్వహించి మూడు వేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచడం జరిగిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సిపిఐ పార్టీ కీలకపాత్ర పోషించి తెలంగాణ సాధించడంలో ముందు వరుసలో ఉందన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం, విద్యార్థులు, యువత, మహిళల కోసం, నిరంతరం వారి హక్కుల కోసం, ప్రజల పక్షాన కార్మికుల కర్షకుల పక్షాన పోరాటలు చేస్తున్నటువంటి పార్టీ సిపిఐ అన్నారు. తాడిత, పీడిత వర్గాల అభ్యున్నతికి సీపీఐ పాటు పడుతుందని, కొంత మంది కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకులు కమ్యూనిస్ట్ పార్టీలు అంతం అయిపోతుందని మాట్లాడుతున్నారని, ప్రకృతి ఉన్నన్ని రోజులు ఎర్రజెండా ఒరగదని ఆయన అన్నారు. సిపిఐ పార్టీకి 100 సంవత్సరాలు పూర్తి వచ్చే నెల జనవరి 18 న ఖమ్మంలో నిర్వహించే శతయంతి ముగింపు ఉత్సవాల భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కమ్యూనిస్టు నాయకులు కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు, మేధావులు అన్ని వర్గాల ప్రజలు సానుభూతి పరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయనందరెడ్డి, జేరిపోతుల జనార్ధన్, గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి శివలింగు కృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు స్వర్గం రాజేశం, మండల సహాయ కార్యదర్శి కొండకింది పోచయ్య, బొడ్ల సాయిలు, మొట్ట శ్రీను, చింత శ్రీను, ముట్రాజ్ పల్లి హమాలి కార్మిక సంఘం నాయకులు, ప్రజ్ఞాపూర్ హమాలి కార్మిక సంఘం నాయకులు, కంకుల కార్మిక సంఘం నాయకులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, మిట్టపల్లి సుధాకర్, రామగళ్ల నరేశ్, నాయకులు నర్సింహ రెడ్డి, కానుగుల రామనకర్ మహిళలు పాల్గొన్నారు.

## లాంగ్ వాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి



డైరెక్టర్ ఆపరేషన్స్

వాస్తవం : రామగిరి

నిర్దేశించిన సమయంలో లాంగ్ వాల్ పనులను పూర్తి చేయని డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి. సూర్య నారాయణ అన్నారు.వారు శుక్రవారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు.అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు నిర్దేశించిన సమయంలో లాంగ్ వాల్ పనులను పూర్తి చేయడానికి తీసుకొంటున్న చర్యలను వివరించారు.అనంతరం డైరెక్టర్ ఆపరేషన్స్ లాంగ్వాల్ 3వ ప్యానెల్ సాల్వేజింగ్ పనుల పురోగతి,4వ ప్యానెల్ తయారీ పనుల పై చర్చించి,భద్రత పై పలు సలహాలు,సూచనలు ఇచ్చారు.తదుపరి వారు గనిలోనికి వెళ్లి పాత లాంగ్ వాల్ పనులను,నూతన ప్యానల్ పనులను పరిశీలించారు.వారు మాట్లాడుతూ లాంగ్వాల్ సాల్వేజింగ్ పనులు నిర్దేశించిన సమయంలో పూర్తిచేసి,లాంగ్ వాల్ నుండి భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని పలు సలహాలు,సూచనలు ఇచ్చారు.వారితో పాటు కార్పోరేట్ సేఫ్టీ జనరల్ మేనేజర్ కె.సాయిబాబా,రామగుండం రీజనల్ సేఫ్టీ జనరల్ మేనేజర్ ఎస్.మధుసూదన్,ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య,ఎస్వోటు జి.ఎం బండి సత్య నారాయణ,ప్రాజెక్ట్ ఇంజినీర్ టి.రఘు రాం,సర్వే అధికారి హన్మండ్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆవిర్భావ శతాబ్ది వేడుకలు

వాస్తవం : వేములవాడ

వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధిలోని గుమ్మి పుల్లయ్య భవన్ లో శుక్రవారం సిపిఐ పార్టీ 100సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సిపిఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి కడారి రాములు జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా కడారి రాములు మాట్లాడుతూ.... 1925 డిసెంబర్ 26 న కాన్ పూర్ లో హార్సత్ మొహాని, తన్నీరువెల్ చెట్టియార్ లు కృషితో సిపిఐ పార్టీ ఆవిర్భావం జరిగిందని, దేశ స్వాతంత్రోధ్య మంలో అతివాద భావజాలంతో పోరాటాలు చేసిందని, నిజాం నిరంకుశ పాలనను తరిమికొట్టి, దేశం లో విలీనం చేయడం కోసం తెలంగాణ సాయుద రైతాంగ పోరాటం చేసిందని, ఎనలేని త్యాగలు, పోరాటాలు, ఆత్మఅర్పణలు చేసి పేదలకు భూములు పంచి, హక్కులు సాధించి అమరుల త్యాగల జెండా సిపిఐ పార్టీ ఎర్ర జెండా అని, ఆనాటి నుండి నేటి వరకు దున్నే వానికే భూమి, నీళ్లు, నిధులు నియామకాలు న్యాయబద్ధంగా ఉండాలని కోరుకున్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని, ప్రస్తుతం దేశంలో బీజేపీ ప్రభుత్వం సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు హామీ అటకేక్కిందని, నల్లదనం తెచ్చి 15లక్షలు ప్రతి పౌరుని ఖాతాలో వేస్తామని చెప్పి 11సంవత్సరాలు ఐనా తెచ్చే తోవ్వలు దొరకడం లేదని, 44కార్మిక చట్టాల నుండి 29 చట్టాలను మార్చి 4 కోడ్ లుగా చేసి కార్పొరేట్ లకు అనుకూలంగా దేశ సంపదను దోచిపెడుతూ అనగారిన వర్గాలైన ఆదివాశిల పైన దమనకాండ చేస్తున్నారని, రాష్ట్రము లో సైతం సహజ సంపదలు పౌరులు వినియోగించు కోకుండా చేస్తున్నారని, ఇసుకను తరలించే ఎడ్ల బండ్లను సైతం అనుమతులు లేవని పేదల పైన కేసులు వేస్తున్నారని, వందల సంవత్సరాల కార్మికులకు 8 గంటల పని విధానం కాదని రాష్ట్ర ప్రభుత్వం 10 గంటల పని విధానం తీసుకోచ్చిందని, కానీ మినిమం వెజెస్ అమలు చేయని నిస్సహాయ పరిస్థితి అని, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతి ఉద్యోగిని పేర్మినెంట్ చేయాలని, అందరికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, ఈ ఎస్ ఐ, పిఎఫ్ సౌకర్యాలు అందరికి ఉండాలని, ఖమ్మం లో జరిగే 100సంవత్సరాల సిపిఐ పార్టీ ఆవిర్భావ సభను జనవరి 18న పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎల్ల. దేవరాజు, వేములవాడ రూరల్ మండల కార్యదర్శి శ్రీరాముల. నర్సయ్య, కె వి అనసూర్య, పండుగ పోచమల్లు, గాజుల పోశెట్టి, నామాల శ్రీను, ఆకుల ఆంజనేయులు, పండుగ చంద్రయ్య, పెంబర్ రాజు, రేగుల రమేష్, రేగుల. కనకరాజు, దప్పు శ్రీను, పెంట అంజి, కడారి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలి

## ఈసీఐఎల్ చౌరస్తాలో సీఐటీయూ నిరసన




వాస్తవం : ఉప్పల్

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలు ఎంజీఎన్ఆర్ఈజీఏ,నూతన విద్యుత్ చట్టం,నాలుగు లేబర్ కోడ్స్,శాంతి ఒప్పందం వంటి ప్రజా వ్యతిరేక చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీఐటీయూ కాప్రా సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో, నిరసన కార్యక్రమం నిర్వహించారు.సీఐటీయూ కాప్రా సర్కిల్ కమిటీ కన్వీనర్ పి. గణేష్ నేతృత్వంలో,కమలానగర్ సీఐటీయూ కార్యాలయం నుంచి ఈసీఐఎల్ ఎక్స్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించి,అనంతరం ఈసీఐఎల్ చౌరస్తాలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పి.గణేష్ మాట్లాడుతూ,నాలుగు లేబర్ కోడ్స్ పూర్తిగా కార్మిక వ్యతిరేకమని,వీటి వల్ల ఉపాధి అవకాశాలు తగ్గి 12 గంటల పని గంటలు విధించే ప్రమాదం ఉందన్నారు.ఎంజీఎన్ఆర్ఈజీఏ నూతన విధానం వల్ల గ్రామీణ కార్మికులకు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.మేడ్చల్ జిల్లా సీఐటీయూ మాజీ అధ్యక్షుడు కోమటి రవి మాట్లాడుతూ,నూతన విద్యుత్ చట్టం ద్వారా ఉచిత విద్యుత్తును రద్దు చేసి విద్యుత్తు రంగాన్ని ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు.శాంతి ఒప్పందం వల్ల అణు విద్యుత్తు రంగంలో ప్రజా భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బీవీ సత్యనారాయణ,ఉన్నికృష్ణ, వెంకట్, మణికంఠ,సంతోష్,షరీఫ్,సఫియా,శ్రీనివాస్,శ్రీనివాసరావు,దుర్గయ్య, శివన్నారాయణ,యాదగిరిరావు, కొండల్ రెడ్డి,రవిశంకర్,హరిప్రసాద్ పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



## పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

జూలపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రోజున కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను జూలపల్లి మండలంలోని పలు గ్రామాలకు చెందిన 24 మంది లబ్దిదారులకు రూ.24 లక్షల 02 వేల 784 /- రూపాయల విలువగల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు..ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో,పలు గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు,వార్డు సభ్యులు,లబ్ధిదారులు దారులు,మండల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధికి ప్రత్యేక నిధులపై అసెంబ్లీలో చర్చించాలి

## కమ్యూనిస్టు సర్పంచ్‌లు ఆదర్శ పంచాయతీలుగా తీర్చిదిద్దాలి

## వ్యక్తిగత దూషణలతో ప్రజా సమస్యల్ని పక్కదోవ పట్టిస్తున్న పాలక పార్టీలు

## సిపిఎం సర్పంచ్ లు , వార్డు సభ్యుల అభినందన సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ






వాస్తవం : సిరిసిల్ల

డిసెంబర్ – 29 నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో పల్లెల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధుల కేటాయింపుపై ప్రధాన చర్చ జరగాలని, పాలక పార్టీలైన బిజెపి , కాంగ్రెస్ , బిఆర్ఎస్ వ్యక్తిగత దూషణల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ప్రజాసమస్యలను గాలికి వదిలేస్తున్నారని, గెలిచిన సిపిఎం సర్పంచ్ లు గ్రామాలను ఆదర్శ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. సిరిసిల్ల చేనేత వస్త్ర వ్యాపార సంఘ భవనంలో శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో గెలిచిన సిపిఎం సర్పంచ్ లు , వార్డు సభ్యుల అభినందన సభ సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ.... పల్లె సీమలు పచ్చగా ఉండాలంటే పల్లెల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడానికి అసెంబ్లీలో ప్రత్యేక చర్చ జరిగి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.తమ పార్టీ పశ్చిమ బెంగాల్ లో అధికారంలో ఉన్నప్పుడు 73 , 74 రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీలకు నేరుగా 50 శాతం నిధులు కేటాయించి పల్లెల అభివృద్ధికి కృషి చేసిందని చెప్పారు.కేరళ సిపిఎం ప్రభుత్వం అనుసరించిన విధానాల ఫలితంగా పంచాయతీ పాలన దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు.రాష్ట్రంలో గత ప్రభుత్వం సర్పంచ్ లకు నిధులు సకాలంలో ఇవ్వకుండా పంచాయతీల అభివృద్ధిని బలహీనపర్చిందని అన్నారు. ఈ ప్రభుత్వము సరైన సమయంలో గ్రామాలకు సరిపడా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పెద్ద పంచాయతీలకు రూ. 10 లక్షలు, చిన్న పంచాయతీలకు రూ.5 లక్షలు ఇస్తామని చెప్పిన వాగ్దానాలు నీటి మూటలు కావొద్దన్నారు. పంచాయతీల అభివృద్ధి అంటే నూటికి 64 శాతం మంది ప్రజల అభివృద్ధి అని చెప్పారు. బిజెపి , కాంగ్రెస్ , బిఆర్ఎస్ నేతలు వ్యక్తిగత దూషణల ద్వారా ప్రజా సమస్యలను పక్కదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.ప్రజా సంక్షేమం కోసం ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోటీ పడాలని కోరారు. బిజెపి ఎంపీ బండి సంజయ్ వ్యక్తిగత దూషణలు విద్వేషాలే తమ రాజకీయ విధానంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు.మత విద్వేషాలు రెచ్చగొట్టి తమ పబ్బం గడుపుకుంటారని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు.బిజెపికి బలహీన వర్గాల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి బలహీన వర్గాల రిజర్వేషన్ లకు పాటుపడాలని చెప్పారు గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి నిధులు క్రమక్రమంగా తగ్గిస్తూ పూర్తిగా చట్టాన్ని నీరుగార్చి గాంధీ పేరుని తొలగించే విధంగా బిజెపి వ్యవహరిస్తుందన్నారు. వామపక్షాల ఒత్తిడి వలన వచ్చిన నరేగా చట్టాన్ని నాశనం చేసి బిజెపి తీసుకొచ్చిందని విమర్శించారు కార్మికుల పొట్టలు కొట్టే నాలుగు లేబర్ కోడ్ లను బిజెపి తెచ్చిందన్నారు తద్వారా కార్పొరేట్లకు బిజెపి ఎర్ర తివాచి పరుస్తుందన్నారు. గతంలో 5 ఆదర్శ పంచాయతీలను నాటి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఎంపిక చేస్తే ఆ 5 గ్రామాలకు సిపిఎం పార్టీ సర్పంచులు ఉన్నారని చెప్పారు. గ్రామాలలో మౌలిక వసతులైనా తాగునీరు , విద్యుత్తు , వీధిలైట్లు , అంతర్గత రోడ్లు వంటి ప్రాథమిక సౌకర్యాల కల్పనకు ఏలోటు రాకుండా సరిపడా నిధులు కేటాయించాలని వచ్చిన ప్రతి పైసా ప్రజా సంక్షేమం కోసం ఖర్చు పెడుతూ ప్రజలకు సిపిఎం పాలన ఇలా ఉంటుందని రుజువు చేయాలని చెప్పారు. రాబోయే స్థానిక ఎంపీటీసీ , జడ్పిటిసి , మునిసిపల్ ఎన్నికల్లో సిపిఎం సత్తా చాటాలని ఆయన పిలుపునిచ్చారు.సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు మాట్లాడుతూ.....రాజన్నసిరిసిల్ల జిల్లాలో సిపిఎం కార్మిక వర్గ సమస్యల పైనే కాదు పల్లె ప్రాంత ప్రజల హృదయాల్లో ఎర్రజెండా ఎగిరిందన్నారు. ఎర్రజెండా సిరిసిల్ల డి ఎన్ ఏ లో ఉందని చెప్పారు జిల్లాలో సాగించిన కార్మిక పోరాటాలు , పోడు భూముల సమస్యలు , ఇండ్ల స్థలాల పోరాటాలు వంటి ప్రజాఉద్యమాలలో ప్రభావంతో సిపిఎం గెలిచిందన్నారు. జనరల్ స్థానంలో వీర్నపల్లి సర్పంచ్ గా గెలుపొందిన మల్లారపు జ్యోత్స్న ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్ గ్రామంలో సర్పంచ్ గా గెలుపొందిన గన్నేరం వసంత గర్జనపల్లి ఉపసర్పంచిగా గెలుపొందిన న్యాత మోహన్, వార్డు సభ్యులు గుండెల్లి కళ్యాణ్ , లింగంపల్లి అనిల్ , రజనీకాంత్ , హారిక తదితరులను శాలువాలు కప్పి మెమంటోలు అందజేసి ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు కే వి ఎస్ ఎన్ రాజు , సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి , జవ్వాజి విమల , మల్లారపు అరుణ్ కుమార్ , కోడం రమణ, జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నర్సయ్య , గురజాల శ్రీధర్, మల్లారపు ప్రశాంత్ , అన్నల్దాస్ గణేష్ , సూరం పద్మ , శ్రీరాముల రమేష్ చంద్ర, వివిధ ప్రజా సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190


# జీహెచ్ఎంసీ ఎన్నికల్లో దళితుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయాలి

**ఎస్ సి రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం చేస్తాం**

**మహా ఎమ్ ఆర్ పి ఎస్ యువ నాయకులు బి ఎస్ ఆర్ నాని**

**జనాభా దామాషా ప్రకారం 8 వార్డులు కేటాయించాలని మహా ఎంఆర్పీఎస్ డిమాండ్**



వాస్తవం కుత్బుల్లాపూర్ ఆర్ సి

రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో దళితుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లను తప్పనిసరిగా అమలు చేయాలని మహా ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం అయ్యింది. జగద్గిరిగుట్ట 126 డివిజన్ ముక్దుం నగర్ సాయి బాబా ఫంక్షన్ హాల్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం లో మహా ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర యువ నాయకులు బి ఎస్ ఆర్ నాని మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం ఎస్సీ వర్గాలకు తగిన న్యాయం చేయాలని, వార్డుల డెలిమిటేషన్‌లో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని మహా ఎమ్ ఆర్ పి ఎస్ గా ప్రభుత్వాన్ని కోరారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తాజాగా చేపట్టిన డెలిమిటేషన్ ప్రకారం మొత్తం 300 వార్డులు ఏర్పాటు కాగా, అందులో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి 30 వార్డులు కేటాయించారు. అయితే గతంలోనూ, ఇప్పుడు కూడా ఈ నియోజకవర్గంలో ఎస్సీ రిజర్వేషన్లు సరైన విధంగా అమలు చేయలేదని మహా ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ముత్యపాగ నర్సింగ్ రావ్ మాదిగ ఆరోపించారు. దళితుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ జనాభా 20 శాతం ఉన్నప్పటికీ, వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించకపోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. – 8 రిజర్వుడ్ సీట్లు, జనరల్ స్థానాలలో లో ఒకటి దళితులకీ ఇవ్వాలిని అన్ని రాజకీయ పార్టీలకు మీడియా ముఖంగా విజ్ఞప్తి చేశారు. జనాభా దామాషా ప్రకారం కనీసం 8 వార్డులను ఎస్సీకి రిజర్వ్ చేయాలని, అదేవిధంగా జనరల్ వార్డులలో ఒకటిని ఎస్సీ అభ్యర్థికి కేటాయించాలని దళిత సంఘాల మాజీ అధ్యక్షుడు కిషన్ రావ్ డిమాండ్ చేశారు. ఇది ఎస్సీ వర్గాలకు రాజకీయ భాగస్వామ్యం కల్పించేందుకు అత్యంత అవసరమని 50 దళిత సంఘాలు తీర్మానం చేశాయని పేర్కొన్నారు. అనుమకొండ ప్రేమ కుమార్ మాదిగ మాట్లాడుతూ రాబోయే జి ఎచ్ ఏం సి ఎలక్షన్ లో అన్ని రాజకీయ పార్టీలు మొదటి ప్రాధాన్యత దళిత ఉద్యమకారులకు ఇవ్వాలని, అన్ని రాజకీయ పార్టీలలో ఉన్న దళిత నాయకులకు కేటాయించాలి డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు, ముత్యపాగ నర్సింగరావు మాట్లాడుతు రిజర్వేషన్ సాధన కోసం జోనల్ కమిషనర్, హైదరాబాద్ కమిషనర్, అధికారులు వద్దకు కమిటీ అందరితో పాటు కలిసి మన కుత్బుల్లాపూర్ లో రిజర్వేషన్ల సాధనకై ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియచేశారు. జి ఎచ్ ఏం సి ఎలక్షన్ రిజర్వేషన్ సాధన సమితి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు. ఈ లక్ష్య సాధన కోసం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రిజర్వేషన్ సాధన కోసం స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు ఎస్ సి సెల్ నాయకులు కె చెన్నయ్య తెలిపారు. ఎస్సీ హక్కుల కోసం అన్ని దళిత సంఘాలను, ప్రజాసంఘాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎస్సీ వర్గాలకు న్యాయమైన రిజర్వేషన్లు అమలు చేయకపోతే, పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శేరి లింగంపల్లి మహా ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు అశోక్ పెరవలి నరేష్, సి ఎచ్ దాసు, రామచందర్, కుమార స్వామి, తలారి చైతన్య, సీనియర్ దళిత నాయకులు జోగు వెంకట్, కుత్బుల్లాపూర్ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ అధ్యక్షుడు పి. గణేష్, నరేష్, రవీందర్, సుమారు 50 మంది దళిత నాయకులు పాల్గొన్నారు.

## భౌతిక కాయాలకు నివాళులు అర్పించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి



వాస్తవం : సూర్యాపేట

సూర్యాపేట నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాలలో శుక్రవారం మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి పలు మృతదేహాలకు నివాళులర్పించి, వారి కుటుంబాలను పరామర్శించారు. ఈసందర్భంగా చివ్వెంల మండల కేంద్రంలో కరెంట్ షాక్‌తో మృతి చెందిన తండ్రి మాదాసు బుచ్చయ్య, చిన్న కుమారుడు మాదాసు లోకేష్ ల పలు మృతదేహాలకు జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో పూలమాలలు వేసి నివాళులర్పించి, అలాగే గుంపుల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన నాతాల నారాయణమ్మ మృతదేహానికి నివాళులర్పించి, అదేవిదంగా లక్ష్మి నాయక్ తండలో అనారోగ్యంతో మృతి చెందిన బానోత్ లక్ష్మణ్ నాయక్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు.

## శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్‌గా జక్కు నారాయణ ఎన్నిక



వాస్తవం : గంభీరావుపేట

గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్‌గా ఆలయ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. భక్తుల విశ్వాసం, ఆలయ అభివృద్ధి లక్ష్యంగా నిర్వహించిన ఈ ఎన్నికల్లో పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ చైర్మన్‌గా జక్కు నారాయణ, ఉపాధ్యక్షులుగా ఇప్ప కాయల నరేందర్, ప్రధాన కార్యదర్శిగా కొమ్ము చంద్రం, క్యాషియర్ గా కాస రవి, రైటర్ గా బండ దేవరాజ్, సోషల్ మీడియా ఇన్చార్జిలుగా బీర ప్రసాద్, రాచర్ల వేణు కుమార్, సలహాదారులుగా బిపేట బాల్ చందర్, కేశవ చారి, పాతూరి బా ల్రెడ్డి లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ జక్కు నారాయణ మాట్లాడుతూ, ఆలయ పరిపాలనలో పారదర్శకతను పాటిస్తూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి అన్నివర్గాల సహకారం తీసుకుంటూ ముందుకు సాగుతామని అన్నారు.

## గ్రామస్తులచే ఘన సన్మానం

**స్థానిక సంస్థ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచులను వార్డు నెంబర్లను అభినందించిన బూసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్**



వాస్తవం : నల్గొండ

పెద్దవూర మండల కేంద్రము పరిధిలోని ఈదులగూడెం కు చెందిన గ్రామస్తులు కర్నాటి వినోద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బూసి రెడ్డి పాండు రంగారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి, కర్నాటి వినోద్ రెడ్డి, ఐద్రి మొగలయ్య, రామలింగయ్య, పబ్బు పెద్ద లింగయ్య, పబ్బు వెంకటయ్య, లింగాల భిక్షమయ్య, లింగాల వెంకన్న, అమ్రోజు రామలింగయ్య, విడియాల కిరణ్, చింతకల అంజయ్య, పబ్బు కోటేష్, లింగాల చంటి, సాలయ్య, బక్కలయ్య లింగాల, బిపిఆర్ వైడిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్ మరియు ఈదులగూడెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పాలనకు రాష్ట్రంలో చక్కటి స్పందన

కాంగ్రెస్ ప్రజా రంజక
పాలనతో పేదలు సంతోషం
కెసిఆర్ మీ అర్థరహిత
విమర్శలను ప్రజలు క్షమించరు
గజ్వేల్ కార్యకర్తల కృషితో
ఫాంహౌజ్ కే కేసీఆర్ పరిమితం
కెసిఆర్ వ్యంగ్య విమర్శలకు
హద్దు అదుపు లేకుండా ఉంది
రాష్ట్ర మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి,
పొన్నం ప్రభాకర్



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

మాజీ సీఎం కేసీఆర్ చేస్తున్న వ్యంగ్య విమర్శలను ప్రజలు క్షమించరని, అర్థరహిత విమర్శలకు కూడా హద్దంటూ ఉండాలని రాష్ట్ర మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట అంక్షా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం, సన్మాన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిలుగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న ప్రజా రంజక పాలనతో చక్కటి ఫలితాలు రాగా, గుబులు పుట్టిన కేసీఆర్ ఫాంహౌజ్ వీడినట్లు ఎద్దేవా చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో లక్షకుపైగా ఓట్లు సాధించిన కాంగ్రెస్ అభ్యర్థులు కెసిఆర్ ను నైతికంగా ఓడించినట్లు స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేని దరిద్రపు భాషను ప్రవేశపెట్టిన కేసీఆర్ ఇంకా తన పద్ధతి మార్చుకోవడం లేదని ఎద్దేవా చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న చారిత్రాత్మక పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీతో పేద ప్రజలు సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్రంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో చక్కటి ఫలితాలు రాగా, అదే స్ఫూర్తితో గజ్వేల్ లో ఎంపిటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో సత్తా చాటాలని ఆకాంక్షించారు. కార్యకర్తల కష్టంతోనే 92 సర్పంచ్ స్థానాలను గెలుచుకోగా, త్వరలోనే గజ్వేల్ సర్పంచులను సీఎం రేవంత్ రెడ్డితో కలిపిస్తానని హామీ ఇచ్చారు. క్రమశిక్షణ కలిగిన గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో సైతం కష్టపడగా, సమిష్టి కృషితో కెసిఆర్ ను ఎదుర్కొంటుండడం హర్షనీయమని అన్నారు. అయితే సిద్దిపేట జిల్లాతో పాటు గజ్వేల్ ప్రాంతానికి కావాల్సిన అభివృద్ధి పనులు, నిధుల మంజూరి అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తేగా, అదనపు ఇండ్లు, సిసి రోడ్లు తదితర అభివృద్ధి పనుల మంజూరీకి సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారంలో సర్పంచ్ల పాత్ర ఎంతో ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని నిరంతరం వారికి అందుబాటులో ఉంటూ సేవలందించాలని కోరారు. గజ్వేల్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి నేతృత్వంలో మంచి ఫలితాలు వస్తుండగా, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనను గెలిపించి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో కూర్చుండబెట్టే బాధ్యత పార్టీ శ్రేణులు తీసుకోవాలని అన్నారు. కష్టపడే తత్వం కలిగిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కలిగి ఉండడం ఆయన అదృష్టమని వివరించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి అధ్యక్షత వహించగా, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, భూం రెడ్డి, ఎలక్షన్ రెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ దేవేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్, సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్త, సర్పంచుల ఫోరం అధ్యక్షులు అశోక్ రెడ్డి, వెంకటేష్, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, కిష్టా గౌడ్,సుఖేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన తుర్కపల్లి సర్పంచ్, వార్డ్ సభ్యులు



## కేకే ఆధ్వర్యంలో చేరికలు

వాస్తవం : ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండలం లోని తుర్కపల్లి గ్రామానికి చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రోడ్డ భాగ్య అలాగే వార్డు సభ్యులను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించిన సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కే కే మహేందర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతున్నాయని పేర్కొన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ లో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తలారి రాణి నర్సింలు,మహిళ మండల అధ్యక్షులు వనిత,పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలతో బీటి రోడ్డు నిర్మాణం చేపట్టాలి



## పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్,కొదురుపాక గ్రామాల మధ్యలో ఉన్న సమ్మక్క సారలమ్మ గద్దెల వరకు 99 లక్షల రూపాయలతో,పెద్దపల్లి మండలం తుర్కలమద్దికుంట గ్రామంలోని హనుమాన్ విగ్రహం నుండి సమ్మక్క సారలమ్మ గద్దెల వరకు నూతనంగా నిర్మాణం చేపట్టనున్న బిటి రోడ్డుకు 99 లక్షల రూపాయల నిధులతో స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు..ముందుగా నారాయణపూర్,తుర్కల మద్దికుంట గ్రామాల నాయకులు ఎమ్మెల్యే విజయరమణ రావుని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్,ఇరు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు,వార్డు సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో మైసమ్మ ఆలయం పునర్నిర్మాణాన్ని ప్రారంభించిన రామగుండం ఎస్ఐ సంధ్యారాణి

వాస్తవం : రామగుండం రూరల్



పెద్దపల్లి జిల్లా రామగుండం పట్టణంలోని రైల్వే ఫ్లైఓవర్ ముఖద్వారం పక్కన గల మైసమ్మ దేవాలయాన్ని గురువారం రాత్రి గుర్తు తెలియని దుండగులు కూల్చివేశారు. పవిత్రమైన దేవాలయాన్ని రాత్రికి రాత్రే నేలమట్టం చేయడంతో స్థానిక భక్తులు, హిందూ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసాయి. శుక్రవారం ఉదయం ఈ ఘటన వెలుగులోకి రావడంతో స్థానికులు షాక్కు గురయ్యారు. విషయం తెలుసుకున్న రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ సంధ్యారాణి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.ఆలయ విధ్వంసం జరిగిన తీరును పరిశీలించారు.హిందూ యువవాహిని నాయకుడు పైతరీ రాజు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో భక్తులురామగుండం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.మతపరమైన నమ్మకాలను దెబ్బతీసేలా ప్రవర్తించిన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.దుండగుల చర్యకు వెనకాడకుండా, హిందూ యువవాహిని ఆధ్వర్యంలో భక్తులందరూ కలిసి కూల్చివేసిన చోటే తిరిగి ఆలయ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించారు. తిరిగి పునరనిర్మాణం చేసిన ఆలయం ఎదుట రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, తూండ్ల శ్రీనివాస్ పటేల్, జాగటి శ్రీకాంత్, మద్ది అన్వేష్ లు కొబ్బరి కాయలు కొట్టి అమ్మ వారికి సమర్పించారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఐ సంధ్యారాణి,హిందూ యువ వాహిని పైతరి రాజు, భక్తంజనేయ స్వామి కమిటీ కోశాధికారి జాగటి శ్రీకాంత్, కొమురయ్య, తూండ్ల శ్రీనివాస్, మద్ది అన్వేష్ రెడ్డి, జ్ఞానశేఖర్, మామిడి సాయిచరణ్,బండి రమేష్, దాసరి అరవింద్, నాని నరేష్, టోనీ, సూర్య, రాజశేఖర్, సోమ సాగర్, వినోద్ కుమార్, గన్న బబ్బులు, రాకేష్, కార్తీక్, ఉదరి సంజీవ్, అలకుంట మహేష్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఛలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయండి

**252 జీవోను సవరించే వరకు పోరాటం ఆగదు**

**జర్నలిస్టులు హక్కులను కాలరాస్తామంటే సహించేది లేదు**

**టియు డబ్ల్యు జె హెచ్ 143 రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా**



వాస్తవం : వేములవాడ

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టి యు డబ్ల్యు జె హెచ్ 143 రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం నిర్వహించే ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టి యు డబ్ల్యు జె హెచ్ 143 రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా పిలుపునిచ్చారు. వేములవాడ పట్టణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సయ్యద్ లాయక్ పాషా మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం విడుదల చేసిన నూతన జీవో 252 వర్కింగ్ జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ఉందని మండిపడ్డారు. నూతన జీవో ప్రకారం డెస్క్ జర్నలిస్టులు, కేబుల్ జర్నలిస్టులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కులను, సంక్షేమాన్ని కాలరాసే విధంగా ప్రభుత్వం అనుసరించినట్లయితే సహించేది లేదని ధ్వజమెత్తారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులను గత ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో విస్మరించారన్నారు. మెజారిటీ జర్నలిస్టుల సహకారంతో అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం అంతకంటే దారుణంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. నూతనంగా విడుదల చేసిన జీవో నెంబర్ 252 ను వెంటనే సవరించని యెడల రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ నేతృత్వంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృత పరుస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రేగుల రాంప్రసాద్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీ, వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నర్సయ్య, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, అబ్దుల్ జబ్బర్, దెబ్బటి ప్రవీణ్, చేకూర్తి నవీన్ పాల్గొన్నారు.

## మేడిపల్లి మండలంలో ఘనంగా

## సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావ వారోత్సవాలు

**పేదల కోసం, కార్మిక, కర్షకుల కోసం పోరాడే పార్టీయే సిపిఐ పార్టీ**

**మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్**



వాస్తవం : మేడిపల్లి

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మేడిపల్లి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇందిరానగర్ కాలనీలో పార్టీ జెండా రచ్చ కిషన్, భగత్ సింగ్ నగర్ కాలనీలో పార్టీ జెండాను వి బి బాలరాజ్ మరియు వివేకానంద కాలనీలో సిహెచ్ మాధవి లు పార్టీ జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యం సి పి ఐ యు పార్టీ మండల కార్యదర్శి ముడి మార్టిన్ పాల్గొన్నారు.ఈ సమావేశానికి ఉద్దేశించి రచ్చ కిషన్ మాట్లాడుతూ భారతదేశంలో 1925 ఆవిర్భవించి దేశ స్వతంత్రం కోసం ఎన్నో ఉద్యమాలు ప్రాణ త్యాగాలు చేసి స్వాతంత్రం కోసం దేశంలో ఉన్న కార్మికులు కర్షకులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని తెలిపారు. నాటి నుండి నేటి వరకు పేద మధ్యతరగతి ప్రజల పక్షాన ఉంటూ ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ అనేక పోరాట రూపకల్పన చేసింది సిపిఐ పార్టీ అని అన్నారు. పేద ప్రజల సమస్యలను పరిష్కరించడం ఒక్క సీపీఐకే దక్కుతుందని తెలిపారు. ప్రజల యొక్క సమస్యలను పోరాటాల ద్వారా సఫలీకృత విజయాలను తెస్తోందని ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి పరిష్కరించే దిశగా ఎన్నో పోరాటాలు చేసి ప్రజలకు న్యాయం చేకూర్చడం ఒక సిపిఐ కు మాత్రమే దక్కుతుందని సిపిఐ తో పాటు దానికి అనుబంధమైన సంఘాల ద్వారా వివిధ రకాల ఉద్యోగులకు న్యాయం చేకూర్చడం జరిగిందన్నారు. మతోన్మాద బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించాలని, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలను నిర్వహిస్తామని నిరంతరం ప్రజల కోసం, వారి సమస్యల కోసం, పేద మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాల కోసం, భారత కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు వారి వెంట ఉండి, ఎన్నో ఉద్యమాలు చేసి, ప్రజల కోసం ప్రజలతో ఉండి పని చేసే పార్టీ మన భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ పార్టీ దేశంలోనే వందేళ్ల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని, సిపిఐ పేదల కోసం,భూముల కోసం, భుక్తి విముక్తి కోసం, పోరాటాలు చేసి కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం త్యాగాలను చేసిన పార్టీ మన సిపిఐ పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల కౌన్సిల్ సభ్యులు కే ప్రమీల, దండు రమేష్, భూతం ఐలయ్య,కే మహాలక్ష్మి, జి నాగరాజు, బాపురాజు, ఎండి అన్వర్, దండు మదర్, నర్సమ్మ, నాగమణి సిపిఐ పార్టీ నాయకులు ఇస్తారి, సోమరాజు, వెంకటమ్మ, సత్తమ్మ, పి ఆందాలు, సరిత, నీరజ మౌనిక మరియు భగత్ సింగ్ నగర్ కాలనీవాసులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సర్పంచ్‌గా ఎన్నికైన స్నేహితునికి సన్మానం



వాస్తవం : అడ్డగూడూరు

మండల పరిధిలోని ఆజింపేట గ్రామసర్పంచ్‌గా కన్నెబోయిన లింగస్వామి యాదవ్ ఇటీవల జరిగిన మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సందర్భంగా శుక్రవారం తన చిన్న నాటి మిత్రులు మర్యాద పూర్వకంగా కలిసి,అభినందనలు తెలుపుతూ లింగస్వామిని శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు ఇటీకాల నరేష్, లింగాల సోమన్న, కన్నెబోయిన మల్లేష్, దొంతరబోయిన మోహన్, జూలూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

### చిల్కానగర్ డివిజన్

## విభజనపై హర్షం

**బిఆర్ఎస్ నేత పిట్టల నరేష్ ముదిరాజ్**



**వాస్తవం : ఉప్పల్:** జనాభా ప్రాతిపదికను దృష్టిలో ఉంచుకొని చిల్కానగర్ డివిజన్‌ను రెండుగా విభజించిన సందర్భంగా,జిహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయ అధికారులపై తగిన ఒత్తిడి తీసుకొచ్చి ఈ కీలక నిర్ణయం అమలుకు సహకరించిన ఉప్పల్ నియోజకవర్గం ఎ మ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి చిల్కానగర్ డివిజన్ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఉద్యమకారులు కార్యకర్తలు తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. డివి జన్ విభజనతో ప్రజలకు మరింత సమర్థవంతమైన పాలన,వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుందని వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ నిర్ణయంపై స్థానిక ప్రజలు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు అని వారు అన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



# పెద్ద శక్కర్గలో గ్రామంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ



వాస్తవం : మద్నూర్

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని పెద్ద శక్కర్గ గ్రామంలోని శుక్రవారం ఇందిరమ్మ చీరలను సర్పంచ్ విశాలాక్షి రాంపటేల్ పంపిణీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం కృషి చేస్తోందని సర్పంచ్ విశాలాక్షి అన్నారు.అన్ని వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా ముందుకు సాగుతోందని కొనియాడారు.ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ రామ్ పటేల్ వార్డు సభ్యులు ఉన్నారు.

# నూతన గృహప్రవేశంలో పాల్గొన్న సర్పంచ్ ఒగ్గు సాయి



యజమానులను ఆశీర్వదించిన సాయి

వాస్తవం : ఆందోల్

అందోల్ మండలం నేరేడు గుంట గ్రామంలో గ్రామానికి చెందిన మదర్ సాబ్ నూతనంగా నిర్మించిన గృహప్రవేశానికి ఆ గ్రామ సర్పంచ్ ఒగ్గు సాయి కిరణ్ హాజరై దంపతులను ఆశీర్వదించి సుఖ సంతోషాలతో విరజిల్లాలని ఆకాంక్షించారు.అలాగే మదర్ సాబ్ దంపతులు కూడా సర్పంచ్ ఒగ్గు సాయిని పూలమాలలు వేసి చాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయన వెంట ఉప సర్పంచ్ కోదండ ఈశ్వర్ గ్రామ పెద్దలు సంగమేశ్వర్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# లద్నాపూర్ సర్పంచ్‌కు ఐఎన్టియుసి ఆధ్వర్యంలో సన్మానం



వాస్తవం : రామగిరి

శుక్రవారం ఐఎన్టియుసి ఆర్జీ త్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి,ఓసిపి 2 పిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్ ఆధ్వర్యంలో,ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో లద్నాపూర్ సర్పంచ్‌గా గెలుపొందిన వనం రాంచందర్ రావును ఘనంగా సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ,ప్రజల విశ్వాసంతో సర్పంచ్‌గా ఎన్నికైన వనం రాంచందర్ రావు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రామ సమస్యల పరిష్కారం, కార్మికుల సంక్షేమం,ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.ఐఎన్టియుసి సంస్థ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతూ అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి మద్దతు అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసినాయకులు,కార్యకర్తలు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కుక్కల నుండి కాపాడండి మహా ప్రభో

## వీధి కుక్కల దాడిలో చిన్నారికి తీవ్ర గాయాలు





వాస్తవం : రాజేంద్రనగర్

రోజు రోజుకు జనాలపై కుక్కలు దాడులు చేస్తూ బెంబేలెత్తిస్తున్నాయి. పిల్లలు, వృద్దులు అని తేడా లేకుండా అందరిపై తమ పంజా విసురుతున్నాయి. పిల్లలను పాఠశాలలకు, నిత్యవసర వస్తువులకు బయటికి పంపించాలన్నా కుక్కల భయంతో ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొందని తల్లిదండ్రులు వాపోతున్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో పలు కాలనీలలో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నా పట్టించుకునే వారే లేరని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీధి కుక్కల దాడిలో చిన్నారులు తీవ్ర గాయాలతో పాటు ప్రాణాలను సైతం కోల్పోయిన సంఘటనలు కోకొల్లలు. కుక్కల బెడదతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వీధి కుక్కల భారి నుండి కాపాడండి మహాప్రభో అని ప్రజా ప్రతినిధులను, అధికారులను ప్రజలు వేడుకుంటున్నారు. తాజాగా వీధి కుక్కల దాడిలో మూడేళ్ల బాలికకు తీవ్ర గాయాలైన ఘటన రాజేంద్రనగర్ అత్తాపూర్ లో జరిగింది. గురువారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాలిక తండ్రి తెలిపిన వివరాల ప్రకారం... నాగర్ కర్నూల్ కు చెందిన గోపాల్, అంజు దంపతులు. వీరు గత కొన్ని ఏళ్లుగా అత్తాపూర్ ఇంద్రనగర్ కాలనీలో నివాసముంటున్నారు. గోపాల్ ఆటోడ్రైవర్ గా పనిచేస్తున్నాడు. గురువారం మధ్యాహ్నం వీరి కూతురు నిత్యశ్రీ (3) ఇంటి ముందు ఆడుకుంటుండగా వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయి. స్థానికులు అప్రమత్తమై చిన్నారిని కుక్కల దాడి నుండి కాపాడారు.దాడిలో చిన్నారి ముఖానికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే బాలికకు చికిత్స కొ రకు నిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లిన కుటుంబ సభ్యులు. చి న్నారి ముఖానికి అయిన గాయాలకు కుట్లు వేసి చికిత్స అందించిన డాక్టర్లు. ముఖంపై సర్జరీ కొరకు ఉస్మాని యాకు తీసుకెళాల్సిందిగా నిమ్స్ డాక్టర్లు సూచించారని కుటుంబ సభ్యులు తెలిపారు. కంటిలో ఇన్ఫెక్షన్ కొరకు సరోజిని ఆసుపత్రికి కూతురిని తీసుకెళ్లానని పాప ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని తండ్రి గోపాల్ తెలిపారు.

# గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబెర్‌లను సత్కరించిన ఎమ్మెల్యే



రాజ్ ఠాగూర్

వాస్తవం అంతర్గాం



పెద్దపల్లి జిల్లా అంత ర్గాం, పాలకూర్తి మండలంలోని వివిధ గ్రామాల గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ఆత్మీయంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సన్మానించారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ ర్పాటు చేసిన ప్రజా పాలన నేపథ్యంలో ప్రజల వద్దకే సంక్షేమ ఫలాలు అందించాలని సూచించారు.అలాగే ప్రభుత్వం మేజర్ గ్రామపంచాయతీలకు రూపాయలు పది లక్షలు, చిన్న గ్రామపంచాయతీలకు ఐదు లక్షల రూపాయలు నిధులను సీఎం నిధుల నుండి నేరుగా సర్పంచులకు అందజేస్తున్నట్టు తెలిపారు.కాంగ్రెస్ ప్రభు త్వ హయాంలో పట్టణ ప్రాం తాలతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని అన్నారు.ఈ నేపథ్యంలోనే రైతులకు సాగు, తాగు నీరు అందించడంతో పాటు సకాలంలో పంట పండించేందుకు తగిన సహకారం అందిస్తున్నామన్నారు.అదేవి ధంగా పంట దిగుబడికి సంబంధించి గిట్టుబాటు ధరను రైతులకు అందించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రైతులను సంపన్నులుగా చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు చేపట్టిందన్నా రు. సన్న చిన్నకారు రైతులను సర్కారు అన్ని విధాలుగా ఆదుకుంటుందని పేర్కొన్నారు. గ్రామాలలో అభివృద్ధి సాధిస్తేనే దేశం అభివృద్ధి సాధిస్తుందనే ఉద్దేశంతో గ్రా మీణ ప్రాంతాలపై ముందుగా అభివృద్ధి చేస్తున్నామన్నా రు.అదే క్రమంలో కొత్తగా ఏర్పాటైన పాలకులు ప్రజా సంక్షేమంతో పాటు గ్రామాల అభివృద్ధిని దృష్టిలో పెట్టు కొని పని చేయాలన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యలు లేని పల్లెలుగా తీర్చి దిద్ది ఆదర్శ గ్రామాలుగా రూపుదిద్దాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనలీ ఠాగూర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే నీ మాటతీరు మార్చుకో...



## మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్

వాస్తవం:రామగిరి

శుక్రవారం రామగిరి మండలం సెంటనరి కాలనీ టౌన్ లోని శ్రీపాద ఐఎన్టియుసి భవనంలో రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న,సెంటనరి కాలనీ టౌన్ అధ్యక్షులు కాటం సత్యం ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్‌లో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ,మంథని నియోజకవర్గంలో ఈ ప్రాంత శాసన సభ్యులు, తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో నియోజకవర్గం అభివృద్ధి,సంక్షేమ బాటలో ముందుకు సాగుతుంటే,మాజీ శాసనసభ్యుడు నిన్నటి రోజున శ్రీధర్ బాబు పై,అలాగే వారి సోదరులు శ్రీను బాబు పై అనుచితంగా మాట్లాడడం అత్యంత ఖండనీయం అని అన్నారు. అభివృద్ధి ఏమీ జరగలేదు అని ఆయన మాట్లాడటం కళ్లుండి కబోధిలా మాట్లాడినట్టే అని అన్నారు. ఈ ప్రాంతంలో మా నాయకులు చేసిన అభివృద్ధిని చూసే,దుద్దిల్ల కుటుంబానికి చెందిన పెద్దలు శ్రీపాదరావుతో సహా 40-45 సంవత్సరాలుగా ప్రజలు ఆదరిస్తూ ఓట్లు వేస్తున్నారు. రాజకీయంగా విమర్శ చేయాలంటే, విమర్శించే పద్ధతిలో చేయాలి,ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలి,మా నాయకులు సూచనలను స్వీకరిస్తారు కానీ రాపో,వాడు వీడు అంటూ మాట్లాడటం నీ అహంకారాన్ని మాత్రమే చూపిస్తుంది. మాట్లాడే పద్ధతి మార్చుకో మాట తీరు నేర్చుకో ప్రజల కోసం పని చేయడం నేర్చుకో ఇంకొకసారి మా నాయకులపై ఈ తరహా భాష వాడితే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు ఖబర్దార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తోట చంద్రయ్య,సర్పంచ్ లు చిందం మహేష్, ఇల్లందుల సంజీవ్,రొడ్డ మౌనిక కుమార్, వీరగోనీ రమాదేవి శ్రీనివాస్,ఉప సర్పంచ్ లు కలవేన శ్రీకాంత్, కావేటి మల్లీశ్వరి,కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మట్ట రాజ్ కుమార్,మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమరయ్య,మాజీ జెడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్,ఐఎన్టియుసి ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి,మాజి సర్పంచ్ తీగల సమ్మయ్య,నాయకులు బంక్ మల్లేష్,నవీన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం వేడుకలకు

# ఢీజేలకు అనుమతి లేదు

మాదకద్రవ్యాల రావణ జరగకుండా చర్యలు

బెట్టింగ్ యాపులపై పోలీసులు గట్టిగా నిఘా పెట్టాలి

ధర్మారం పోలీస్ స్టేషన్‌ని తనిఖీ చేసిన డీసీపీ భూక్యా రాంరెడ్డి

వాస్తవం : ధర్మారం







నూతన సంవత్సరవేడుకల సందర్భంగా డీజేలకు ఎలాంటి అనుమతి లేదని, ఒకవేళ యువత నిబంధనలకు వ్యతిరేకంగా డీజే ప్రదర్శన చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి డీసీపీ బి రాంరెడ్డి స్పష్టం హెచ్చరించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం పోలీస్ స్టేషన్ ఠాణాను, డీసీపీ బి రాం రెడ్డి, సీఐ కే ప్రవీణ్ కుమార్ శుక్రవారం రోజున తనిఖీ చేశారు. రోడ్లపై అల్లరి చేస్తూ తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, 31న డ్రంక్ అండ్ డ్రైవ్ చేపడతామని డీసీపీ హెచ్చరిక జారీ చేశారు. గంజాయి రవాణా, బెట్టింగ్ యాప్‌లపై పోలీసులు గట్టి నిగా పెట్టాలని సూచించారు. అనంతరం ఆయన పోలీస్ స్టేషన్ సందర్శించి రికార్డులు పరిశీలించారు. నేరాలు ఈతరాత్ర విషయాలపై పోలీసు సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. పోలీస్ స్టేషన్ పరిశుభ్రంగా ఉండటం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోడీసీపీ రాంరెడ్డి,సీఐ కె ప్రవీణ్ కుమార్,ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## నూతన సర్పంచులతో కేశవపట్నం ఎస్సై సమావేశం

శంకరపట్నం : వాస్తవం



శంకరపట్నం మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు,ఉపసర్పంచులతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సై శేఖర్ రెడ్డి మాటాడుతూ గ్రామాల్లో శాంతి..భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని సూచించారు. డ్రగ్స్ నిర్మూలన, నేర నివారణకు సంబంధించిన గ్రామస్థాయి సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించాలని తెలిపారు. అలాగే రోడ్డు భద్రత దృష్ట్యా ప్రమాదకర ప్రాంతాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు ముఖ్య ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై శేఖర్‌రెడ్డి నూతన సర్పంచులు,ఉపసర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో ఏ ఎస్సై సంపత్ రెడ్డి పాల్గొన్నారు

## నిబంధనల వమ్ము..కళ్ళలో దుమ్ము



వాస్తవం : రాజేంద్రనగర్

రూల్స్ ని తుంగలో తొక్కి నిబంధనల వమ్ము చేస్తున్న భారీ వాహనదారులు. శుక్రవారం దుర్గా నగర్ చౌరస్తా నుండి రాజేంద్రనగర్ వెళ్తున్న టిప్పర్ వాహనంలో నుండి డస్ట్ పౌడర్ రోడ్డుపై పడుతున్న దృశ్యాలు కనిపించాయి. డస్టర్ పౌడర్ తో దుమ్ములేస్తున్నా డ్రైవర్ పట్టించుకోకుండా వాహనాన్ని నడిపిస్తూ ఉండడం గమనార్హం. నో ఎంట్రీ టైం లో రహదారుల పైకి వస్తు నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను నడుపుతూ ట్రాఫిక్ పోలీస్ లకు సవాల్ విసురుతున్నారు. లక్ష్మీగూడా నుండి ఈ భారీ వాహనం బయలుదేరింది. డ్రైవర్ నిర్లక్ష్యంతో రోడ్డు పొడవునా కళ్ళలో పడుతున్న దుమ్ముతో వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. నో ఎంట్రీ టైం లో రహదారుల మీదికి భారీ వాహనాలు రావడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులకు ఇలాంటి వాహనాలపై చాలాన్లు విధించే అధికారం మాత్రమే ఉంది. ప్రమాదాలకు కారణం అవుతూ నిబంధనలను ఉల్లంఘిస్తున్న భారీ వాహనాల పట్ల ఆర్టిఏ అధికారులు కఠినంగా వ్యవహరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

వేలాది భక్తులు స్వామి దర్శనం



వాస్తవం: వేములవాడ

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీ భారీగా నెలకొంది. వెలాది మంది భక్తులు శ్రీ భీమేశ్వర స్వామి వారిని దర్శించుకున్నట్లు ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. సమ్మక్క,సారలమ్మ జాతర సమీపిస్తున్న నేపథ్యంలో భక్తులు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మొక్కులు సమర్పించే ఆనవాయితీ ఉండగా భక్తులు సందోహం నెలకుంది. భక్తుల సంఖ్య కనుగుణంగా ఆలయ అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. క్యూలైన్ కాకుండా అక్రమంగా వెళ్లితే చర్యలు తప్పదని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే హెచ్చరించారు.

## గురుకుల ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

తెలంగాణలోని గురుకులాల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైనట్లు వరంగల్, కరీంనగర్ ప్రాంతీయ సమన్వయ అధికారి డిఎస్. వెంకన్న తెలిపినట్లు తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామం బాలికల గిరిజన కళాశాల, పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు. 5వ తరగతి,6 నుండి 9వ తరగతి వరకు బ్యాక్లాగ్ సీట్లలో అడ్మిషన్ కోసం అన్ని గురుకులాలకు కలిపి కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ నిర్వహించి ఈ సీట్లను భర్తీ చేయనున్నారు. ఈనెల 12 నుంచి వచ్చే నెల 21 వరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

# ఆయిల్ పామ్ సాగుతోనే రైతులకు లాభం

## మార్కెట్ చైర్మన్ వెంకన్న

తుంగతుర్తి : వాస్తవం

రైతులు వరి సాగుకు బదులుగా అధిక ఆదాయాన్నిచ్చే ఆయిల్ పామ్ తోటలను సాగు చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న సూచించారు. శుక్రవారం గొట్టిపర్తి గ్రామంలో కేతిరెడ్డి సత్యనారాయణ రెడ్డి పొలంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటి మెగా ప్లాంటేషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న ఈ పంట ద్వారా రైతులు ఆర్థికంగా ఎదగవచ్చన్నారు. కంపెనీ మేనేజర్ శశి కుమార్ మాట్లాడుతూ..నాలుగో ఏట నుండి ఎకరానికి 10 టన్నుల దిగుబడి వస్తుందని, ప్రభుత్వం డ్రిప్, ఎరువులపై రాయితీలతో పాటు మొదటి నాలుగేళ్లు ఎకరానికి రూ. 4,200 ప్రోత్సాహకం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలుకల మంజుల,ఫీల్డ్ ఆఫీసర్ అశోక్ మరియు రైతులు పాల్గొన్నారు.



### సుశ్రుత గ్రామీణ వైద్య వార్షికోత్సవ మహాసభలకు

# హాజరైన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

వాస్తవం : నల్గొండ

నల్లగొండ జిల్లా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం 19వ వార్షికోత్సవ మహాసభలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన రోడ్లు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి,నేతి రాజేశ్వరరావు బోల్లేపల్లి శ్రీనివాస రాజు పొనుగోటి హనుమంతరావు గుమ్మల మోహన్ రెడ్డి పరమాత్మ కే గోవర్ధన్ దాసోజు సత్యనారాయణ చారి డాక్టర్ మునిర్ షరీఫ్, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.ముఖ్య అతిథి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం గుర్రంపోడు మండల కమిటీ సభ్యురాలు నల్లగొండ జిల్లా ఈసీ మెంబర్ డాక్టర్ కంబాల శివలీల తన న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాలువా లు కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మరియు వివిధ జిల్లాల ఆర్.ఎం.పిలు, పీ, ఎం,పీ ల సభ్యులు పాల్గొన్నారు.





# సిపిఐ జెండా ఆవిష్కరణ

వాస్తవం : రాజేంద్రనగర్

సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సిపిఐ జెండాను రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి, రాష్ట్ర నాయకుడు పుస్తకాల నర్సింగ్ రావు ఆవిష్కరించారు. సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్య గారి నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన జెండా ఆవిష్కరణ, సమావేశ కార్యక్రమం శుక్రవారం రాజేంద్రనగర్ లోని ఏఆర్ దేవరాజ్ భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా నర్సింగ్ రావు మాట్లాడుతూ... 100 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో సిపిఐ పార్టీ అణగారిన వర్గాల హక్కుల కొరకు పోరాడిందన్నారు. త్యాగాలకు మారుపేరు ఎర్రజెండా పార్టీ అని పేర్కొన్నారు.సాయుధ పోరాటంలో నిజాంను ఎదిరించి పది లక్షల ఎకరాల భూమి పేదలకు పంచిన ఘనత సిపిఐ కే దక్కుతుందని అన్నారు. 4000 గ్రామాలను విముక్తి చేసే పోరాటంలో 4,500 మంది అమరులయ్యారని గుర్తు చేశారు.స్వాతంత్రానంతరం కూడా కార్మికుల హక్కులు,రైతుల పక్షాన పోరాడుతున్న ఏకైక పార్టీ అని చెప్పారు.ఖమ్మంలో వచ్చే నెల 18న జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల భారీ బహిరంగ సభను లక్షలాది మందితో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా 5 లక్షల మంది, 42 దేశాల ప్రతినిధులు ఈ సభకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జె.ఆనంద్ గౌడ్,జె.సదానంద గౌడ్,సయ్యద్ ఖాజా, హుస్సేన్,జి.సత్యం,మునేశ్వరి,మౌనిక,శాంతమ్మ, పుష్ప, భవాని తదితరులు పాల్గొన్నారు.



## జూదం ఆడుతున్న ఏడుగురిపై కేసు నమోదు

ఎస్ఐ ఆర్ సాయి కృష్ణ

వాస్తవం : చిగురుమామిడి



ఇందుర్తి గ్రామ శివారులో అక్రమంగా డబ్బులతో పేకాట ఆడుతున్న ఏడుగురిని పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం సాయంత్రం పట్టుకున్నారు.చిగురుమామిడి ఎస్ఐ ఆర్ సాయి కృష్ణ, పోలీసు సిబ్బందితో కలిసి గ్రామ పంచాయతీ సమీపంలో ఆక స్మిక దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో పేకాట ఆ డుతున్న పల్లెర్ల రమేష్, మారెళ్ల చంద్రయ్య,భీమనాథుని శ్రీనివాస్,బుర్కి రవీందర్,తీగల శ్రీనివాస్,మహమ్మద్ సాదిక్,నరుగుల కొమురయ్యలను అదుపులోకి తీసుకు న్నారు.ఈ సందర్భంగా వారి వద్ద నుండి మొత్తం రూ.4,240 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అక్రమ జూదం సామాజిక శాంతి భద్రతలకు భంగం కలిగిస్తోందని ఎస్ఐ సాయి కృష్ణ పేర్కొన్నారు.అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ ఘటనపై తెలంగాణ గేమింగ్ చట్టం సెక్షన్ 9(1) ప్రకారం క్రైం నంబర్ 265/2025 గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాయి కృష్ణ తెలిపారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దారం హన్మంతరెడ్డి తండ్రి దారం గంగరాజిరెడ్డి శుక్రవారం మరణించగా,ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వారి భౌతికాయానికి నివాళు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మర్రి గడ్డ గ్రామపంచాయతీ సర్పంచ్ దూది మనిషా- శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్




వాస్తవం : రామగిరి

కల్వచర్ల గ్రామానికి చెందిన మొగిలి దుర్గయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా,వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని క్లబ్ డైరెక్టర్,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి లయన్స్ క్లబ్ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించిన లయన్స్ క్లబ్ సభ్యులు తమ సహకారంతో బాధిత కుటుంబానికి రూ.6,000/- ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ సమాజంలో ఆపదలో ఉన్న కుటుంబాలకు సహాయ సహకారాలు అందించడం లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కో-ఆర్డినేటర్ మెల్మురి శ్రీనివాస్,సభ్యులు అసం తిరుపతి,గొట్టిముక్కల మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కైవసమే బిజెపి ఎజెండా

**గజ్వేల్, ఆర్అండ్ఆర్ కాలనీలో ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కారానికై కృషి**
**పట్టణ, ఆర్అండ్ఆర్ కాలనీ ప్రజలు బిజెపి పార్టీనే ఆదరిస్తారు**
**బిజెపి నాయకులు**



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కైవసమే లక్ష్యంగా పట్టణ, ఆర్అండ్ఆర్ కాలనీ లో ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కారానికై కృషి చేస్తూ భారతీయ జనతా పార్టీ బలోపేతానికి పనిచేయాలని గజ్వేల్ స్థానిక ప్రజ్ఞా గార్డెన్ లో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ ఆదేశాల మేరకు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ తో బిజెపి గజ్వేల్ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, బిజెపి సీనియర్ నాయకులు యెల్లు రాం రెడ్డి మాట్లాడుతూ.. ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ఉన్న పెండింగ్ సమస్యల పరిష్కారానికై పట్టణ అభివృద్ధి లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందన్నారు. త్వరలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, బిజెపి రాష్ట్ర నేతల పర్యటన ఉంటుందన్నారు. మున్సిపాలిటీలోని ప్రతి వార్డు, ఆర్అండ్ ఆర్ కాలనీల ప్రజలను కలుస్తూ బిజెపి జండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. గజ్వేల్ పట్టణంలో పెండింగ్ పనులను పూర్తిచేయడంలో బిఆర్ఎస్ పార్టీ విఫలమైంది. కాంగ్రెస్ పార్టీ కేవలం గ్రూప్ కుమ్ములాటలతోనే కాలం గడుపుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పేర్ల శ్రీనివాస్,కుడిక్యాల రాములు,ఉప్పల మధు,కమ్మరి శ్రీను,నత్తి శివకుమార్,చెప్యాల వెంకట రెడ్డి,నాగు ముదిరాజ్,మాజీ కౌన్సిలర్లు సుభాష్ చంద్ర బోస్,రామచంద్ర చారి,గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శులు నాయిని సందీప్ కుమార్, మాదుగురి నరసింహా ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే

వాస్తవం : గోదావరిఖని



పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పవర్ హౌస్ కాలనీ (నూతన 4వ డివిజన్)లో ప్రజల సౌకర్యార్థం భారీ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు,డివిజన్ అధ్యక్షులు ఎం.డి. నాజీముద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సుమారు 70 లక్షల రూపాయల ట్రాన్స్ఫర్ డ్యూటీ నిధులతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు.?ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ?నగరాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని,కాలనీల్లో నెలకొన్న మౌలిక వసతుల కొరతను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు.?ఎంతో కాలంగా పవర్ హౌస్ కాలనీ వాసులు డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని, ఈ కొత్త అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంతో ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.?ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ప్రణాళికాబద్ధంగా డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వేగోళపు రమాదేవి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ముస్తఫా, మందపెల్లి సతీష్, వసంత, మౌనిక, కల్యాణ్, ఆరిఫ్ బాబా, వినోద్, విశాల్ సింగ్, డివిజన్ పెద్ద మనుషులు చిప్ప రాజయ్య, ధనుంజయ్, భద్రయ్య, నెగురు నర్సయ్య, కిషన్ రావు, చంద్రయ్య మరియు మహిళలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# ప్రేమావతి పేటలో క్రిస్మస్ వేడుకలు



వాస్తవం : రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ ప్రేమావతి పేట్ గ్రామం బెతేస్తా ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన ముత్తు యాదవ్, ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి శుక్రవారం జరిగిన వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి ప్రార్థనలో పాల్గొన్నారు. జై భీమ్ జై రామ్ సంఘం ప్రధాన కార్యదర్శి ఎల్లకాడి సూర్యం చర్చి పెద్దలు గోల్కొండ శంకరయ్య, తంగడిపల్లి భాస్కర్, సునిగంటి యాదయ్య, కవ్వగూడెం హరినాథ్ ఆహ్వానం మేరకు పోలీస్ అధికారులు క్రిస్టమస్ వేడుకలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తంగడి పల్లి మోజెస్, బండ్లగూడెం బెంజమేన్,గోల్కొండ రాములు,సత్యనందం, గోల్కొండ లేవిరాజ్,గోల్కొండ ఉపేందర్,ఎల్లకాడి చంద్రశేకర్,బర్ల సుమన్,కవ్వగూడెం గౌతమ్, బండ్లగూడెం మోజెస్,పుష్పరాజ్,ఎల్లకాడి అనిల్ కుమార్,రాకేష్, బెన్నీ,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

**పలు కుటుంబాలను పరామర్శించిన**

# మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



వాస్తవం : రామగిరి

రామగిరి మండలంలోని పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్. రామగిరి మండలం పన్నూరు గ్రామంలో భీఆర్ఎస్ పార్టీ నాయకులు తోట్ల శ్రీనివాస్ తల్లి కనుకమ్మ ఇటీవల మరణించగ వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాగేపల్లి గ్రామంలో తీగల వేంకటి మరణించగ వారి పార్థీవ దేహాన్ని కి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు అనంతరం కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన,కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు,నమస్తే తెలంగాణ రిపోర్టర్ బండ సాయి శంకర్కు ఇటీవలే ప్రమాదంలో కాలు ఫ్యాక్చర్ కాగా చికిత్స పొంది ఇంటికిరాగ పరామర్శించి,ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.

**చందుర్తి పోలీస్ స్టేషన్ని**

# తనిఖీ చేసిన వేములవాడ ఎఎస్పీ



వాస్తవం: చందుర్తి

వేములవాడ నూతన ఎఎస్పీ రుత్విక్ సాయి శుక్రవారం చందుర్తి పోలీస్ స్టేషన్ ని తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి కేసుల్లో పురోగతి వివరాలు సేకరించారు. పెండింగ్ కేసులు వివరాలు సేకరించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. శాంతి భద్రతలు,మత్తు పదార్థాల నిర్మూలనకు పకడ్బందీగా నిర్వహించే చర్యలపై ఎఎస్పీ రుత్విక్ సాయి సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సిఐ జి వెంకటేశ్వర్లు,ఎస్ ఐ జిల్లెల్ల రమేష్. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన
వాస్తవం డిజిటల్ పత్రిక
ఆర్ఎన్ఐ అనుమతులున్న
జనోదయ ప్రింట్ పత్రికలకు
రాజకీయ,
ఆర్థిక,సామాజిక,సాహిత్య
వ్యాసాలతోపాటు
ఇతర వార్తల కవరేజీ
సమాచారాన్ని పంపడానికి
ఆహ్వానం
8074124190
9618616110







మానసాని కృష్ణా రెడ్డి
వాస్తవం,జనోదయ
తెలుగు దినపత్రికల
ప్రధాన సంపాదకులు
Manasani Krishna Reddy

### కష్ట జీవుల రెక్కలు విరుస్తున్న

# విబిజి రాంజీ బిల్లును రద్దు చేయాలి

దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి
రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి
నూతన బిల్లుకు వ్యతిరేకంగా ప్రజలను
చైతన్యం పరచి ఉద్యమం చేపడతాం



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

గ్రామీణ ప్రజల ఉపాధిని దెబ్బతీసి పొట్ట కొట్టే వి బి జి రాంజీ బిల్లును రద్దు చేయాలని చిప్పల యాదగిరి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆనాటి యూపీ ప్రభుత్వం ప్రజలకు ఉపాధి కల్పించాలని మంచి ఉద్దేశంతో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం తీసుకురావడం జరిగిందని అన్నారు. దేశ ప్రజలకు ఉపాధి లభించడం తో పాటు కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయని అన్నారు. కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసి విబిజి రాంజీ బిల్లు పార్లమెంట్లో పెట్టడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల పన్నులను ఎగవేస్తూ జీఎస్టీ రూపంలో పెద్ద మొత్తంలో కేంద్ర ప్రభుత్వం లాగేసుకుంటు పార్లమెంట్లో చర్చించకుండా స్థాయి సంఘాన్ని ఏర్పాటు చేయకుండా ప్రవేశపెట్టిందని విమర్శించారు. ఈ నూతన బిల్లులో గ్రామీణ ఉపాధి హామీ పని డబ్బులు గతంలో 90 శాతం కేంద్రం భరిస్తే ఇప్పుడు 60 శాతం కుదించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలపై 10 శాతం నుండి 40 శాతం విదిస్తూ అన్నారు. దేశానికి స్వతంత్రం కోసం పోరాడిన గాంధీ పేరును తొలగించడం విచారకరం అని తెలిపారు. ప్రజల హక్కులను దేశంలో లౌకిక, ప్రజాస్వామ్యన్ని కాలరాస్తు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ పనులు కుంటుపడ్డాయని 200 రోజులు పనికల్పించాలని, రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలని ఈ నూతన బిల్లుకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం పరచి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పొన్నాల కుమార్, మాల మహానాడు యువజన నాయకులు నిరుడి స్వామి, బీసీ సంగం గజ్వేల్ నాయకులు బాకీ స్వామీ తదితరులు పాల్గొన్నారు

# అడ్మిన్ బిల్డింగ్‌లో హద్దులు దాటిన లీలలు

ఎగ్జిక్యూటివ్స్ వాష్ రూంలో రాసలీలలు?
రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ అధికారులు
చూసిన వ్యక్తులను ఉద్యోగం నుండి తొలగింపు
చిన్న విషయం,చూసి చూడనట్టు ఉండండి
అంటూ బెదిరిస్తున్న అధికారులు?





వాస్తవం : జైపూర్

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలో ఉన్న సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో సింగరేణికి సంబంధించిన ఇద్దరు అధికారులు కామంతో కళ్ళు మూసుకుపోయి అడ్మిన్ బిల్డింగ్‌లో రాసలీలలుచేస్తున్నారని ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే, పవర్ ప్లాంట్ లో ఉన్నటువంటి అధికారులకు సంబంధించిన బిల్డింగ్ లో కొంత కాలంగా గుట్టు చప్పుడు కాకుండా మహిళా కార్మికులతో అసభ్యంగా ప్రవర్తిస్తూ , వారిని బెదిరిస్తూ అక్కడే ఉన్నటువంటి వాష్ రూమ్లని ఓయో రూములు కన్నా అధ్వానంగా వాడుతున్నారాని అక్కడే ఉన్న సిబ్బంది తెలియ చేశారు. వాష్ రూమ్ కడగడానికి వెళ్ళిన వ్యక్తి ఈ సంఘటనని చూడడం జరిగింది. ఆ వ్యక్తి అక్కడే ఉంటే పర్సనల్ ( డీజీఎం), వెల్ఫేర్ ఆఫర్స్ వారి పనులకి ఆటంకం కలుగుతుందని భావించి ఆ వ్యక్తిని తన విధులనుంచి తొలగించడంతో అసలు విషయం వెలుగులోకి రావడం జరిగింది. అంతే కాకుండా బలవంతంగా ఇంటికి పిలిపించుకునే వాళ్ళని, ఈ విషయం సదురు ఇళ్లలో తెలిసి గొడవలు కూడా జరిగినాయని, దానితో వాల్ల భార్యని కొట్టడం జరిగిందని, ఈ ఘర్షణ లో అధికారి భార్యకు తలకి గాయం కూడా అయ్యిందని కార్మికుల సమాచారం. ఈ డి లాంటి ఉన్నత అధికారులు ఉన్నటువంటి బిల్డింగ్‌లో ఈ లాంటి కామ కలపాలు జరుగుతున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పైన ఇతర మహిళా కార్మికులు మండిపడుతున్నారు. ఈ విషయం పైన సదురు అధికారులతో మాట్లాడి నప్పుడు చిన్న విషయం అని తేలికగా కొట్టిపారేశారు. చూసి చూడనట్టు ఉండాలని ఉచిత సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ డిను వివరణ అడగగా ఫోన్ కట్ చేసి లిఫ్ట్ చేయడం లేదు. మా దగ్గర అధికారుల కాల్ రికార్డింగ్స్ ,వాట్సప్ చాటింగ్‌కి సంబంధించిన స్క్రీన్ షాట్స్ ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించక పోయినట్లయితే ఆధారాలతో సహా సింగరేణి అధికారుల ముందు పెట్టడం జరుగుతుందని, అయిన స్పందించక పోతే ప్రెస్‌క్లబ్ లో అందరి బండారాలు బయట పెట్టడానికైనా సిద్ధంగా ఉన్నాము. ఇప్పటికైనా దీనికి సంబందించిన అధికారులను వెంటనే విధుల నుండి డిస్మిస్ చేయాలని మహిళా కార్మికులు మండిపడుతున్నారు.

### ప్రభుత్వ ఉద్యోగం సాధించిన

# యువకుడికి సన్మానం



వాస్తవం : గంభిరావుపేట

గంభీరావుపేట మండల కేంద్రంనికి చెందిన గుడి కాడి నాగరాజ్ యాదవ్ గ్రూప్ 3లో జూనియర్ అసిస్టెంట్ హైదరాబాద్ ఇంటర్ బోర్డు హయ్యర్ ఎడ్యుకేషన్ లో ప్రభుత్వ ఉద్యోగం సాధించడంతో శుక్రవారం మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ నాయకులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షులు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బొంగు మల్లేషం యాదవ్, నాయకులు పెదవేణి వెంకట యాదవ్,గోగు లింగం యాదవ్,టి దేవేందర్ యాదవ్,బినవే ని శ్రావణ్ యాదవ్, గొడుగు దేవయ్య యాదవ్, ఎలుక మల్లేశం యాదవ్, గుడి కాడి శ్రీకాంత్ యాదవ్, అన్వేష్ యాదవ్,నవీన్ యాదవ్, మహేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

### మాగంటి సునీతకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన

# అబ్దుల్ గని,వారి టీం



వాస్తవం : జూబ్లీహిల్స్

తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌నియోజకవర్గం దివంగత,మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి బిఆర్ఎస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి, మాగంటి సునీత గోపీనాథ్ పుట్టినరోజు శుక్రవారం. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం గణపతి కాంప్లెక్స్‌లో ఉన్న వారి క్యాంపు కార్యాలయంలో మాగంటి సునీత గోపీనాథ్ కి శాలువాతో ఘనంగా సన్మానించి, ప్రత్యేకంగా తెప్పిచ్చిన కేకును కట్ చేపించి ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రహమత్ నగర్ డివిజన్ హెచ్‌ఎఫ్ నగర్ బస్తి అధ్యక్షుడు అబ్దుల్ గని. ఈ పుట్టినరోజు వేడుక కార్యక్రమంలో అబ్దుల్ గనితోపాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


